


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:14 సంచిక:13 శుక్రవారం 13-3-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## పీపుల్స్ ఫ్రెండ్లీగా
# అటవీ శాఖ పనితీరు మారాలి



-రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెద్ద ఎత్తున ఆవిష్కరణలు రావాలి
-ఏఐ సాయంతో వైద్య ఖర్చులు తగ్గించేలా చర్యలు
-వేసవిలో వడగాలుల మరణాలు ఉండకూడదు
-6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

### జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి









**అమరావతి, మార్చి 12:లక్ష్యం న్యూస్**

ప్రభుత్వంలోని అన్ని విభాగాలు ప్రజా కోణంలోనే ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని, జరుగుతోన్న ప్రగతికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ముఖ్యంగా అటవీ శాఖ పనితీరు పీపుల్స్ ఫ్రెండ్లీగా మరింతగా మారాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక జూనియర్ ఐఏఎస్‌లకు హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చేలా సీనియర్లు సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున వివిధ అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఏఐ సాయంతో వైద్య పరీక్షలు నిర్వహించే వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయం. తక్కువ వ్యయంతో పోర్టబుల్ గా ఉండేలా మెడ్ టెక్ టూల్స్ తయారు చేయాలి. ఆర్టీఐహెచ్ ద్వారా మరిన్ని ఆవిష్కరణల్ని చేసి ప్రజారోగ్యం కోసం వినియోగిద్దాం. రూట్, రోడ్ ఆప్టిమైజేషన్ కూడా చేసుకుని 108 అంబులెన్సులు త్వరితగతిన చేరుకునేలా చూడాలి. మారుమూల ప్రాంతాల్లో ఉండే వ్యక్తులను కూడా అతి తక్కువ టైమ్ లో 108 చేరుకోవాలి. ఈసారి వేసవి ప్రభావం ఎక్కువ ఉంటుందని అంచనాలు ఉన్నాయి. వడగాలుల ప్రభావంపై ముందుగానే ప్రచారం చేపట్టాలి. వేసవిలో ప్రజలు సురక్షితంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పశువులకు నీటి తొట్టెలను పెద్ద ఎత్తున నిర్మించాం... ఆ తొట్టెల్లో నీళ్లు నింపేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి పశు భీమా పథకాన్ని కూడా సమర్థంగా అమలు చేయాలి. ఎండలో పని చేసే ఉపాధి హామీ కూలీలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి. వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు"అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకింగులిస్తాం**
**- కమిట్మెంట్... కన్విన్స్... కో-ఆపరేట్**
**- పెట్టుబడులను రాబట్టేందుకు కలెక్టర్లకు 3జ ఫార్ములాను నిర్దేశించిన ముఖ్యమంత్రి**
**- అమరావతిలో క్రియేటీవ్ సిటీ, హిందూపూర్‌లో ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు ప్రకటన**
**- 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పెట్టుబడులు, టూరిజం శాఖలపై సీఎం సమీక్ష**

అమరావతి, మార్చి 12: **ఢిల్లీ :లక్ష్యం న్యూస్**

పెట్టుబడులు రాబట్టడం ఆయా శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా... జిల్లా కలెక్టర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టుబడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి... పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి... ముందుకు వచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు 3జ ఫార్ములాను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టుబడి, టూరిజం శాఖలపై జరిగిన చర్చలో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజిజయన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి**

"పెట్టుబడులపై జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలి

## నిర్ణయాధికారంలోనూ
# మహిళలు ఉండాలి

**: వ్యవసాయ రంగంపై రాష్ట్రపతి కీలక వ్యాఖ్యలు.**

- వ్యవసాయ-ఆహార వ్యవస్థలలో మహిళల పాత్రపై గ్లోబల్ కాన్ఫరెన్స్ ప్రారంభ సమావేశానికి హాజరైన రాష్ట్రపతి
- వ్యవసాయ రంగంలో విధాన రూపకల్పన, నిర్ణయం తీసుకోవడం మరియు నాయకత్వ స్థానాల్లో మహిళలు ఎక్కువ పాత్ర పోషించాలి: అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము (మార్చి 12, 2026) న్యూఢిల్లీలో జరిగిన వ్యవసాయ-ఆహార వ్యవస్థలలో మహిళల పాత్రపై ప్రపంచ సమావేశం (GCWAS`2026) ప్రారంభ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.



**ఢిల్లీ :లక్ష్యం న్యూస్**

ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ, విత్తనాలు నాటడం, కోయడం, ప్రాసెసింగ్ మరియు పంటల మార్కెటింగ్ వంటి అన్ని వ్యవసాయ కార్యకలాపాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. మత్స్య సంపద, తేనెటీగల పెంపకం, పశుపోషణ, అటవీ ఉత్పత్తుల సముచిత వినియోగం మరియు వ్యవసాయ ఆధారిత సంస్థల నిర్వహణ వంటి అనేక రంగాలలో వారు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు మహిళలు అమూల్యమైన సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో మొత్తం విద్యార్థి జనాభాలో 50 శాతానికి పైగా బాలికలే ఉన్నారని, అనేక విశ్వవిద్యాలయాలలో ఈ సంఖ్య 60 శాతానికి మించి ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. ఈ బాలికలు విద్యాపరంగా కూడా రాణిస్తున్నారు. వ్యవసాయం మరియు ధాన్యపు ఉత్పత్తిలో నాయకులుగా ఎదగడానికి ఈ ఆశాజనక బాలికలు సాధ్యమైన ప్రతి మద్దతు మరియు ప్రోత్సాహాన్ని అందించడం ప్రభుత్వం, సమాజం మరియు వ్యవసాయ రంగంలోని అన్ని వాటాదారుల బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. నాయకత్వం అనేది తల్లిత్వం యొక్క స్వాభావిక లక్షణం అని ఆయన అన్నారు. అయితే, మాతృత్వం తరచుగా ఇంటి పరిమితులకే పరిమితం అని భావిస్తారు. మనం ఈ మనస్తత్వాన్ని అధిగమించి, మహిళా రైతులకు నాయకత్వం అందించడానికి సాధికారత కల్పించడానికి ముందుకు సాగాలి.

ఐక్యరాజ్యసమితి 2026 సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా రైతుల సంవత్సరంగా ప్రకటించిందని రాష్ట్రపతి అన్నారు. వ్యవసాయ-ఆహార విలువ గొలుసులలో లింగ ఆధారిత అసమానతలను పరిష్కరించడానికి మరియు మహిళలకు నాయకత్వ పాత్రలను ప్రోత్సహించడానికి సమిష్టి చర్య అవసరమని ఈ ప్రకటన పిలుపునిచ్చింది.

వ్యవసాయంలో, ముఖ్యంగా వ్యవసాయ-ఆహార వ్యవస్థలలో మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడం చాలా ముఖ్యం అని రాష్ట్రపతి అన్నారు. భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి అనే ఆలోచనతో ముందుకు సాగుతోందని ఆయన నొక్కి చెప్పారు. వ్యవసాయ రంగంలో విధాన రూపకల్పన, నిర్ణయం తీసుకోవడం మరియు నాయకత్వ స్థానాల్లో మహిళలు ఎక్కువ పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఈ రంగంలో అన్ని స్థాయిలలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండటం వల్ల లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే వ్యవసాయ వృద్ధిని ప్రేరేపిస్తుంది.

## రైతులకు శుభవార్త
# మార్చి 13న పీఎం కిసాన్ 22వ విడత విడుదల!




**- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్చి 13న 22వ విడత PM`KISANను విడుదల చేయనున్నారు; కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**
**-దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18,640 కోట్లకు పైగా జమ అవుతుంది- శివరాజ్ సింగ్**
**- డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ రైతుల ఖాతాలకు ప్రత్యక్ష సహాయం అందిస్తుంది, 22వ విడతతో బదిలీ చేయబడిన మొత్తం రూ.4.27 లక్షల కోట్లకు మించిపోతుంది - శివరాజ్ సింగ్**
**- పిఎం-కిసాన్ యోజన మహిళా రైతులు మరియు చిన్న భూస్వాములకు బలమైన మద్దతుగా మారింది, 22వ విడతలో 2.15 కోట్లకు పైగా మహిళా లబ్ధిదారులు - శివరాజ్ సింగ్ చౌహాన్**

**ఢిల్లీ :లక్ష్యం న్యూస్**

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్చి 13, 2026న గువహతి (అస్సాం) నుండి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీవీ - కిసాన్) పథకం యొక్క 22వ విడతను విడుదల చేస్తారు. దీని కింద, దేశంలోని 9.32 కోట్లకు పైగా రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఐదీ ద్వారా రూ.18,640 కోట్లకు పైగా మొత్తాన్ని బదిలీ చేస్తారు. ఈ సమాచారాన్ని నేడు అందిస్తూ, కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిన అచంచలమైన నిబద్ధత మరియు 'అన్నదాత సమ్మాన్' యొక్క దృఢ నిశ్చయం అని అభివర్ణించారు. 22వ విడతతో, బదిలీ చేయబడిన మొత్తం మొత్తం రూ.4.27 లక్షల కోట్లకు మించిపోతుంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఫిబ్రవరి 2019లో ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి, ప్రధానమంత్రి - కిసాన్ కింద అర్హత కలిగిన రైతు కుటుంబాల ఖాతాలకు రూ.4.09 లక్షల కోట్లకు పైగా నేరుగా బదిలీ చేయబడిందని మరియు 22వ విడత విడుదలతో, బదిలీ చేయబడిన మొత్తం రూ.4.27 లక్షల కోట్లకు మించి ఉంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ తెలియజేశారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తొలిసారిగా చిన్న, సన్నకారు రైతులకు ప్రత్యక్ష ఆదాయ మద్దతును అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో చారిత్రాత్మకమైన మరియు శాశ్వత మార్పుకు పునాది వేశారని ఆయన అన్నారు. ప్రధానమంత్రి - కిసాన్ పథకం కింద, అర్హత ఉన్న ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ. 6,000 ఆర్థిక సహాయం మూడు సమాన వాయిదాలలో అందించబడుతుందని, ఈ మొత్తాన్ని ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేస్తామని కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్ తెలియజేశారు.

**22వ విడతలో 2.15 కోట్లకు పైగా మహిళా రైతులకు ఆర్థిక సహాయం అందనుంది.**

ఈ సకాలంలో సహాయం రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి వ్యవసాయ ఇన్పుట్లను కొనుగోలు చేయడానికి సహాయపడుతుందని, విద్య మరియు ఆరోగ్యం వంటి ముఖ్యమైన గృహ అవసరాలను తీర్చడంలో వారికి సహాయపడుతుందని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతులను, ముఖ్యంగా మహిళా రైతులను శక్తివంతం చేయాలనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను నొక్కిచెప్పిన చౌహాన్,

## స్థలం కేటాయించడానికి
# ప్రభుత్వం సిద్ధం..



**హైదరాబాద్ ,లక్ష్యం న్యూస్**

నెట్‌ఫ్లిక్స్ సంస్థ విస్తరణకు భారత్ ఫ్యూచర్ సిటీలో అవసరమైన స్థలం కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను నిర్వహించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయం కూడా ఈ మహానగరం నుంచి కొనసాగించాలని అభిలషించారు.

- దేశంలో ముంబై తర్వాత హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను ముఖ్యమంత్రి గారు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి ప్రారంభించారు. ఐలైన్ స్టూడియో ప్రారంభంతో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో హైదరాబాద్ విప్లవాత్మకమైన మార్పులకు వేదిక కానుంది.
- ఈ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ తరుణం వచ్చేసింది. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో సరిపడా పరిమాణంలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణ కోసం స్థలం కేటాయిస్తాం. అవసరమైతే నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయాన్ని హైదరాబాద్‌కు రిలొకేట్ చేయాలి.
-ఒకప్పుడు బ్లాక్ అండ్ వైట్ నుంచి టెక్నోకలర్, అక్కడి నుంచి ఈస్ట్‌మన్ కలర్, తర్వాత 70 ఎంఎం, డాల్బీ, అక్కడి నుంచి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందింది. ఈ ప్రాంతం టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ కూడా రావాలని మొదటి నుంచి బలంగా కాంక్షిస్తున్నా.
- ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్‌లో ఏర్పాటు కావాలన్నది మా ఆకాంక్ష. 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. మీ పెట్టుబడులకు అన్ని విధాలుగా రక్షణ ఉంటుంది.
-నెట్‌ఫ్లిక్స్ ప్రపంచానికి వినోదం అందించాలని చూస్తోంది. మేం ప్రపంచాన్ని సుసంపన్నం చేయాలని చూస్తున్నాం. మీకూ మాకు మధ్యన సారూప్యత ఉంది. నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ ప్రపంచంలోని అన్ని సంస్కృతులను ప్రజలను ఆహ్వానిస్తుంది. నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ రెండూ గేట్‌వేలుగా పనిచేయడానికి దోహదపడుతాయి.
- ప్రపంచవ్యాప్తంగా వీక్షకుల కోసం ట్యాలెంట్, కంటెంట్‌ను నెట్‌ఫ్లిక్స్ అందిపుచ్చుకుంటే, హైదరాబాద్ అవకాశాలు, ప్రపంచ నైపుణ్యతను కలిగి ఉంది. మనం వారధి లాంటివాళ్లం. మార్పును ఆశించే వాళ్లం.

## 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో...
# ఏపీ జెన్కో చారిత్రాత్మక రికార్డు

- సీఎం చంద్రబాబు సలహాలు, జెన్కో సిబ్బంది కృషితోనే రికార్డు ఉత్పత్తి
- గృహ, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నిరంతరాయ విద్యుత్తే లక్ష్యం
- వేసవి విద్యుత్ అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండాలి
-జెన్కో రికార్డు సాధనకు కృషి చేసిన అందరికీ అభినందనలు
-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి:లక్ష్యం న్యూస్**

రాష్ట్ర విద్యుత్ చరిత్రలో మొదటి సారి ఏపీ జెన్కో 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో లైఫ్ టైం రికార్డు సాధించడం గొప్ప విషయమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (జెన్కో)ను స్థాపించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు ఎప్పుడూ నమోదు కాని విధంగా 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, 5730 మెగావాట్ల ఎక్స్-బస్ ఉత్పత్తి సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఇచ్చిన సలహాలు, సూచనలతో పాటు జెన్కో సిబ్బంది ప్రత్యేక కృషి ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు. జెన్కో సాధించిన అసాధారణ విజయం సందర్భంగా జెన్కో అధికారులతో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సచివాలయం నుంచే వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జెన్కో అధికారులను అభినందించారు.

# వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలే నా బలం, నా ధైర్యం

**తాడేపల్లి::లక్ష్యం న్యూస్**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. "నా ధైర్యం మీరేడ నా బలం మీరేడ నాన్నగారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు. కష్టకాలంలో కూడా వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడి భుజాలపై మోస్తున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని నాపై విశ్వాసం ఉంచిన మీరే మన పార్టీకి అసలైన బలం" అని వైయస్ జగన్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదని, లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని స్థాయిల కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 13-3-2026

# సంపాదకీయం

## 13 ఏళ్ల నరకయాతనకు..

# సుప్రీంవిముక్తి..

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కారుణ్య మరణాలు ఇటీవల పెరుగుతున్నాయి. కారణం ఏదైనా కారుణ్య మరణం కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారు. విచారణ తర్వాత చాలా వరకు తిరస్కరణకు గురవుతున్నాయి. అయితే కొన్నింటిని మాత్రం కోర్టు కూడా అంగీకరిస్తోంది తాజాగా 13 ఏళ్లుగా కోమాలో ఉన్న 32 ఏళ్ల హరీశ్ రాణాకు సుప్రీంకోర్టు కారుణ్య మరణం అనుమతించడం భారత న్యాయ చరిత్రలో చారిత్రాత్మక సంఘటనగా నమోదైంది. అతడికి ప్రాణాధార చికిత్స వ్యవస్థలను తొలగించడానికి సుప్రీం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దేశంలో ఈ విధానానికి మొదటి సారి ఇచ్చిన అనుమతి.ఓ మనిషి కారుణ్య మరణానికి అనుమతినిచ్చింది. 12 సంవత్సరాలకు పైగా కోమాలో ఉన్న 31 ఏళ్ల వ్యక్తికి సుప్రీంకోర్టు బుధవారం పాసివ్ యుథనేషియా మంజూరు చేసింది. అతని కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించాలిన సుప్రీంకోర్టు ఆదేశించింది. పాసివ్ యుథనేషియా అనేది ఒక రోగిని ఉద్దేశపూర్వకంగా ప్రాణాలతో ఉంచడానికి అవసరమైన లైఫ్ సపోర్ట్. ఇతర చికిత్సను నిలిపివేయడం ద్వారా చనిపోవడానికి అనుమతించే ప్రక్రియ.ఘజియాబాద్‌కు చెందిన 31 ఏళ్ల హరీష్ రాణాకు దేశ అత్యున్నత న్యాయస్థానం నిష్క్రియాత్మక కారుణ్య మరణాన్ని మంజూరు చేసింది. తన కొడుకు మరణాన్ని కోరుతూ తండ్రి సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకున్నాడు. న్యాయమూర్తులు జెబి పార్దివాలా, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.అనాయాస మరణం కోరుతూ దాఖలైన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ, జస్టిస్ జె.బి. పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "దేవుడు మనిషిని జీవితాన్ని అంగీకరిస్తున్నాడా లేదా అని అడగడు, జీవితాన్ని అతనే తీసుకోవాలి." అని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా మంచం పట్టిన 31 ఏళ్ల హరీష్ రాణాకు ఇప్పుడు కారుణ్య మరణం మంజూరు కానుంది. గౌరవప్రదమైన మరణ హక్కును గుర్తిస్తూ 2018 కామన్ కాజ్ నిర్ణయం తర్వాత కారుణ్య మరణం అనేది మొదటి న్యాయపరమైన నిర్ణయం. తన తీర్పును వెలువరించే ముందు, హరీష్ కోలుకునే అవకాశం లేదని తేల్చిన రెండు కోర్టు నియమించిన వైద్య బోర్డుల నివేదికలను ధర్మాసనం పరిశీలించింది.ఘజియాబాద్‌లోని రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివసించే హరీష్ తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం, అతను 12 సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యాడు. అతనికి ద్రవ ఆహారం మాత్రమే ఇస్తున్నారు. 2013లో తన ఇంటి నాల్గవ అంతస్తు నుంచి పడిపోవడంతో హరీష్ రాణా తలకు తీవ్ర గాయాలయ్యాయి. దశాబ్ద కాలంగా కోమాలో ఉన్నాడు. వైద్య చికిత్సను ఉపసంహరించుకునేలా హరీష్‌ను పాలియేటివ్ కేర్‌లో చేర్చాలని ధర్మాసనం ఎయిమ్స్ ను ఆదేశించింది. అతని గౌరవాన్ని కాపాడుకోవడానికి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఈ ఉపసంహరణ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది.తీర్పు వెలువరించే ముందు హరీష్ రాణా తల్లిదండ్రులను కలవాలని సుప్రీంకోర్టు కోరిక వ్యక్తం చేసింది. ఢిల్లీకి చెందిన ఎయిమ్స్‌కు చెందిన సెకండరీ మెడికల్ బోర్డ్ ఆఫ్ డాక్టర్లు దాఖలు చేసిన హరీష్ రాణా మెడికల్ రిపోర్టుతో కూడిన నివేదికను చూసి, అది విచారకరమైన నివేదిక అని పేర్కొంది. రోగి పరిస్థితిని పరిశీలించిన తర్వాత, ప్రాథమిక వైద్య బోర్డు అతను కోలుకునే అవకాశం చాలా తక్కువ అని తేల్చి చెప్పింది. డిసెంబర్ 11న, ప్రాథమిక వైద్య బోర్డు నివేదిక ఆ వ్యక్తి పరిస్థితి చాలా విషమంగా ఉందని సూచించిందని సుప్రీంకోర్టు పేర్కొంది. 2023లో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, రోగికి కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించడంపై నిపుణుల అభిప్రాయాన్ని పొందడానికి ప్రాథమిక, ద్వితీయ మెడికల్ బోర్డును ఏర్పాటు చేయడం తప్పనిసరి అయ్యింది. అరుణాకు కారుణ్య మరణం అనుమతించాలని జర్నలిస్ట్ పింకీ విరాణి సుప్రీంకోర్టులో 2011లో పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు చికిత్సను నిలిపివేసి సహజ మరణం (పాసివ్ యూతనేషియా) అనుమతించాలని నిర్ణయించింది, కానీ బాధితుడి తల్లిదండ్రులు, భాగస్వామి లేదా సన్నిహితుల అనుమతి తప్పనిసరిగా నిర్దేశించింది. 'నెక్సట్ ఫ్రెండ్'గా పింకీని నిరాకరించి, ఆసుపత్రి సిబ్బందిని సూరిగా నియమించింది, వారు చికిత్స నిలిపివేయడానికి ఒప్పుకోకపోవడంతో పిటిషన్ తిరస్కరించబడింది. నాలుగు దశాబ్దాలుగా జీవచ్ఛవం వల్ల ఉన్న అరుణా 2015లో న్యుమోనియాతో మరణించిందిఅరుణా కేసు ఆధారంగా 2018లో సుప్రీంకోర్టు 'గౌరవప్రద మరణం'ను ప్రాథమిక హక్కుగా గుర్తించి పాసివ్ యూతనేషియాను అధికారికంగా చట్టబద్ధం చేసింది. హరీశ్ రాణా (ఇంజినీరింగ్ విద్యార్థి) 2013లో చండీగఢ్ యూనివర్సిటీ హాస్టల్ నాలో అంతస్తు బాల్కనీ నుంచి పడిపోయి తలకు తీవ్ర గాయం కారణంగా 13 ఏళ్లు కోమాలో ఉన్నాడు. తల్లిదండ్రులు సుప్రీంకోర్టుకు అనేక సంవత్సరాలు పిటిషన్ చేసిన తరువాత, వైద్య నివేదికల ఆధారంగా మార్చి 2026లో చికిత్స తొలగించడానికి అనుమతించింది, ఇది అరుణా మార్గదర్శకాల ప్రకారం మొదటి సారిగా ఇచ్చిన తీర్పుప్రస్తుత కేసులో చికిత్స నిలిపివేత ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం తన నిర్ణయంలో పేర్కొంది. ప్రాథమిక , ద్వితీయ బోర్డులు నిలిపివేతను నిర్ధారించిన తర్వాత, కోర్టు జోక్యం అవసరం లేదు. ఇది మొదటిది కాబట్టి, ఈ విషయాన్ని కోర్టుకు సూచించడం సముచితంగా పరిగణించకూడదని ధర్మాసన పేర్కొంది. రోగులకు చికిత్స నిలిపివేత ప్రక్రియ మానవీయంగా ఉండాలి, దీనికి ఒక క్రమబద్ధత అవసరమని సుప్రీంకోర్టు తెలిపింది.

# కొత్త ప్రభుత్వం..స్నేహగీతం

**ఢాకా, మార్చి 12,లక్ష్యం న్యూస్**

బంగ్లాదేశ్‌లో పరిస్థితులు మారుతున్నాయి. భారత వ్యతిరేకత క్రమంగా తగ్గుతోంది. భారత్‌తో సఖ్యతగా ఉంటూ కలిసి పనిచేయకుంటే ఇబ్బందని కొత్త ప్రభుత్వం భావిస్తోంది. మహ్మద్ యూనస్ పాలించిన 18 నెలల పాలన నెమ్మదిగా మారుతోంది. బంగ్లాదేశ్ అంతర్గత అవసరాలు, గల్ఫ్ యుద్ధం వల్ల కలిగిన పరిస్థితుల కారణంగా బంగ్లాదేశ్‌లో మార్పు కనిపనిస్తోంది.డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఇంటలిజెన్స్ మేజర్ జనరల్ కైసర్ రసూల్ చౌదరి హఫీజు ఉర్ రహ్మాన్ ఇటీవల భారత్‌కు వచ్చి రా చీఫ్ పరాగ్ జైన్, లెఫ్టినెంట్ జనరల్ ఆర్ఎస్ రమణ్‌లతో సమావేశమయ్యారు. చర్చల వివరాలు బయటపడలేదు. ఇది రక్షణ, ఇన్‌టెలిజెన్స్ సహకారానికి సూచిక.బంగ్లా ఆర్మీలో జమాతే ఇస్లామ్ ప్రభావాన్ని తొలగించేందుకు యూనస్ అనుకూలులను రిటైర్ చేశారు. పోలీస్ విభాగాన్ని పునరుద్ధరిస్తున్నారు. జమాత్ అల్లర్లలో 3,500 మంది పోలీసుల సజీవ దహనానికి విచారణ జరుగనుంది. దీంతో మహ్మద్ యూనిస్, జమాతే ఇస్లామ్ అనుకూలులు ఆందోళన చెందుతున్నారు.ఐఎస్ఐ ఏజెంట్ల చొరబాటు, హిందువులపై దాడులు తగ్గుతున్నాయి. లా అండ్ ఆర్డర్ క్రమబద్ధీకరణకు చర్యలు. ఉస్మాన్ హాదీ హత్య కారకులు బెంగాల్‌లో పట్టుబడ్డారు. వారిని భారత్ బంగ్లాదేశ్‌కు అప్పగించింది. ఈ హత్య వెనుక మహ్మద్‌యూనస్ ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఎన్నికలు వాయిదా వేయడానికి ఈ హత్య చేయించినట్లు సమాచారం.గల్ఫ్ యుద్ధం చమురు సరఫరాను ఆపేసింది. ఆర్మూజ్ జలసంధి మూసుకుపోయింది. బంగ్లాదేశ్‌లో చమురు నిల్వలు అడుగంటాయి. దీంతో దిక్కుతోచని స్థితి నెలకొంఆది. దీంతో బంగ్లాదేశ్ 1.8 లక్షల టన్నుల డీజిల్ సహాయం భారత్‌ను కోరింది. గల్ఫ్‌లో పనిచేసే బంగ్లాదేశీయుల డబ్బు ఆగిపోయింది.కొత్త ప్రభుత్వం భారత్‌తో సఖ్యతే మంచిదని భావిస్తోంది. పాక్ అనుకూల ఎలిమెంట్స్ ఏర్పడే అవకాశం. యూనస్ తప్పుల సరిదిద్దేందుకు చర్యలు. ఆర్థిక సహాయం, రక్షణ సహకారంతో రిలేషన్స్ మెరుగుపడతాయి.

## నిర్ణయాధికారంలోనూ

# మహిళలు ఉండాలి

(మొదటిపేజీ తరువాయి )

అధికారిక భూ యాజమాన్యం, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వనరులు మరియు ఇతర సహాయక వ్యవస్థలకు సంబంధించిన విషయాలలో మహిళా రైతులు సహాయం పొందాలని రాష్ట్రపతి అన్నారు. గత దశాబ్దంలో భారతదేశం వ్యవసాయంలో మహిళలను సాధికారపరచడానికి అనేక చర్యలు తీసుకుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయంలో మహిళా సాధికారతను ప్రోత్సహించడంలో మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలు మరియు రైతు ఉత్పత్తి సంస్థలను ప్రోత్సహించే కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయని ఆయన అన్నారు.
ప్రజలు, గ్రహం, శ్రేయస్సు, శాంతి మరియు భాగస్వామ్యానికి సమాన ప్రాముఖ్యత ఇవ్వడంపై ప్రపంచవ్యాప్తంగా ఏకాభిప్రాయం ఉందని రాష్ట్రపతి అన్నారు. ప్రజల కోణంలో ఆలోచన మరియు చర్యలో లింగ సమానత్వానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్ని భాగస్వాములను కోరారు. వ్యవసాయం సహా ప్రతి కార్యకలాపాల రంగంలో మహిళలు మరియు పురుషులను సమర్థవంతంగా చేర్చుకోవడం వల్ల స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడమే కాకుండా గ్రహం మరింత సున్నితమైన మరియు సామరస్యపూర్వక ప్రదేశంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ ప్రపంచ సమావేశంలో పాల్గొనేవారు పురోగతిని వేగవంతం చేయడానికి మరియు కొత్త శిఖరాలను సాధించడానికి మార్గం సుగమం చేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

GCWS`2026 ను ట్రస్ట్ ఫర్ అగ్రికల్చరల్ సైన్స్ ప్రమోషన్ (ఊూూూ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (×జూూ=), కన్సల్టేటివ్ గ్రూప్ ఆన్ ఇంటర్నేషనల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (జ+×ూూ=), మరియు ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటీ (ూాఎ&ఖీ=ూ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. మూడు రోజుల సమావేశం లింగ భాగస్వామ్యాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి విధాన చట్రాలు మరియు పర్యావరణ వ్యవస్థలను బలోపేతం చేయడం మరియు స్థిరమైన మరియు సమ్మిళిత వ్యవసాయ-ఆహార వ్యవస్థలను నిర్మించడంలో మహిళల అనివార్య పాత్రను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

## రైతులకు శుభవార్త

# మార్చి 13న పీఎం కిసాన్ 22వ విడత విడుదల!

(మొదటిపేజీ తరువాయి )

22వ విడతలోనే 2.15 కోట్లకు పైగా మహిళా రైతు లబ్ధిదారులు ఆర్థిక సహాయం అందుకుంటారని, ఇది గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందని మరియు గ్రామాల్లో మహిళా సాధికారతకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు.

**ప్రధానమంత్రి - కిసాన్ యోజన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది**

PM ` KISAN పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను పెంచిందని, రైతులు అప్పులపై ఆధారపడటాన్ని తగ్గించిందని మరియు వ్యవసాయ పెట్టుబడులను ప్రోత్సహించిందని స్వతంత్ర అధ్యయనాలు కూడా నిరూపించాయని ఆయన పేర్కొన్నారు .ూవీ - ఖ×ూూచీ అనేది పూర్తిగా సాంకేతికత ఆధారిత మరియు పారదర్శక పథకం అని , ఇది మధ్యవర్తులు లేకుండా భారతదేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల ద్వారా పనిచేస్తుందని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.
రైతులు ఇంటి నుండే వ ` KYC పూర్తి చేసుకోవచ్చు.
రైతుల సౌలభ్యం కోసం,ూవీ - ఖ×ూూచీ పోర్టల్‌లో " మీ స్థితిని తెలుసుకోండి (ఖ్రూ) " మాడ్యూల్ అందుబాటులో ఉంచబడిందని శ్రీ శివరాజ్ సింగ్ అన్నారు, ఇక్కడ లబ్ధిదారులు వారి చెల్లింపు స్థితి, అర్హత స్థితి, భూమిని నాటడం, ఆధార్ లింకింగ్ మరియు వ - ఖ్జ స్థితిని ఒకే చోట తనిఖీ చేయవచ్చు. వ - ఖ్జ ప్రక్రియను సరళీకృతం చేయడానికి, ప్రభుత్వం ముఖ ప్రామాణీకరణ ఆధారిత మొబైల్ యాప్‌ను కూడా ప్రారంభించిందని, దీని ద్వారా రైతులు ూూ లేదా బయోమెట్రిక్ పరికరం లేకుండా ఇంటి నుండే వ - ఖ్జని పూర్తి చేయగలరని శ్రీ చౌహాన్ తెలియజేశారు, అయితే రాష్ట్ర మరియు గ్రామ స్థాయి నోడల్ అధికారులు కూడా రైతులకు ఇందులో సహాయం చేస్తున్నారు. ఇంకా, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ూ×- ఆధారిత వాయిస్ చాట్‌బాట్ " కిసాన్ ఇమిత్ర μμ , PM ` KISANకి సంబంధించిన సమాచారాన్ని 11 ప్రాంతీయ భాషలలో 24×7 అందిస్తోంది మరియు ఇప్పటికే లక్షలాది మంది రైతుల ప్రశ్నలను పరిష్కరించింది.
ప్రధానమంత్రి - కిసాన్ ప్రయోజనాలు నిజంగా అర్హత ఉన్న రైతులకు మాత్రమే చేరేలా చర్యలుప్రధానమంత్రి - కిసాన్ ప్రయోజనాలు నిజంగా అర్హత కలిగిన రైతులకు మాత్రమే చేరేలా చూసుకోవడంపై ప్రధానమంత్రి శ్రీ మోదీ ప్రత్యేక దృష్టి సారించారని కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఈ మేరకు, ప్రభుత్వం సంపన్న రైతుల కోసం స్వచ్ఛంద సరెండర్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది మరియు ఏ అర్హత కలిగిన రైతు కూడా ప్రయోజనాలను కోల్పోకుండా ఉండటానికి పొరపాటున తమ ప్రయోజనాలను వదులుకున్న రైతుల ఖాతాలను తిరిగి సక్రియం చేయడానికి ఒక వ్యవస్థను కూడా అమలు చేసింది. జాబితా నుండి అనర్హులు లేదా మరణించిన లబ్ధిదారులను తొలగించడానికి ఈ పథకం కింద ఒక బలమైన ధృవీకరణ వ్యవస్థ అమలులో ఉంది మరియు పూర్తి సంతృప్తిని నిర్ధారించడానికి అర్హత ఉన్న రైతులందరూ వెంటనే నమోదు చేసుకుని ఈ - కెవైసిని పూర్తి చేయాలని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలను ప్రోత్సహిస్తున్నారు.
ప్రధాని మోదీ నాయకత్వంలో, రైతుల ప్రయోజనాలు విధాన రూపకల్పనలో కేంద్రబిందువుగా ఉన్నాయి.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను విధాన రూపకల్పనలో కేంద్రంగా ఉంచిందని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ప్రధానమంత్రి - కిసాన్ పథకం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డుల విస్తరణ మరియు కనీస మద్దతు ధరలో స్థిరమైన పెరుగుదల - ఈ కార్యక్రమాలన్నీ మన ఆహార సరఫరాదారుల జీవితాల్లో సానుకూల మార్పును తీసుకువస్తున్నాయని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతులు, ముఖ్యంగా అస్సాంతో సహా అన్ని రాష్ట్రాల్లోని రైతులు, ూవీ - కిసాన్ పోర్టల్‌లో వారి సమాచార స్థితిని తనిఖీ చేయాలని మరియు అవసరమైతే, వీలైనంత త్వరగా వ - ఖ్జని పూర్తి చేయాలని , తద్వారా మార్చి 13న విడుదల కానున్న 22వ విడత ప్రయోజనాలు వారి ఖాతాలకు సకాలంలో చేరుతాయని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పీపుల్స్ ఫ్రెండ్లీగా

# అటవీశాఖ పనితీరు మారాలి

(మొదటిపేజీ తరువాయి )

### అభివృద్ధికి అటవీ శాఖ ఆటంకంగా మారకూడదు

"అభివృద్ధికి, మౌలిక సదుపాయల కల్పనకు అటవీ శాఖ సహకరించాలి. నాలుగోసారి సీఎంగా చేస్తున్నాను.. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి అటవీ శాఖ విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై ఇప్పటికే డిప్యూటీ సీఎంతో మాట్లాడాను... మళ్లీ మరోసారి మాట్లడతాను. పోలీసు డిపార్ట్మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారిపోయింది... కానీ ఫారెస్టు డిపార్టుమెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా లేరు. మారాల్సిన అవసరం ఉంది. అటవీ శాఖ గ్రీన్ కవర్ పెంచే అంశంపై దృష్టి పెట్టాలి. బయోడైవర్సిటీకి వెళ్లాలి. ప్రజలు ఆహ్లాదంగా పర్యటించేందుకు ఉపయుక్తంగా పరిస్థితులు మారాలి. ఫారెస్టు అధికారులు జిల్లా కలెక్టర్ కిందే పనిచేయాలని గుర్తుంచుకోవాలి. కలెక్టర్లు చెబుతున్నా... అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. నిబంధనలకు అనుగుణంగానే పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలి. సర్వే చేస్తున్న సమయంలో ప్రైవేటు, అటవీ, ఎండోమెంట్ తదితర క్లాసిఫికేషన్ల ప్రకారం రిజర్వు ల్యాండ్ గుర్తించాలి. కొందరు అటవీ శాఖ అధికారుల ఇంప్రాక్టికల్ థింకింగ్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఎలా..? నడకదారిన శ్రీశైలం వస్తున్న భక్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు.. ఆ తర్వాత రోజే తొక్కిసలాట అయ్యే పరిస్థితి వచ్చింది. బద్వేలులోనూ అటవీ శాఖ ఇదే తరహాలో వ్యవహరించింది. ఏమైనా ఇబ్బందులుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ప్రజలను ఇబ్బంది పెట్టేలా... కార్యక్రమాలకు ఆటంకం కలిగేలా వ్యవహరించకూడదు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వినూత్న ఆలోచనలు చేయాలి. స్టార్టప్ కంపెనీలు, యువతలో ఉన్న ఇన్నోవేషన్లను ప్రోత్సహించేందుకు ఆర్టీఐహెచ్(రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) అధికారులు పని చేయాలి. ఆర్టీఐహెచ్‌ను మరింత యాక్టీవ్ చేయాల్సిన అవసరం ఉంది. వినూత్నంగా ఆలోచిస్తారు కాబట్టే... ూ×ఎకు యువ అధికారులను నియమించాం. యువ అధికారులకు సీనియర్లు సహకరించాలి.. వారికి హ్యాండ్ హోల్డింగ్ అందించాలి "అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి

.(మొదటిపేజీ తరువాయి )

పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది... వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షించాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ×ూదీ వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హిందుపూర్ సమీపంలో ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఆతిథ్య రంగంలో అభివృద్ధికి ఆస్కారం**

"ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించాం. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు.. ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి. పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి.. వాటికి ఎంతో చరిత్ర ఉంటుంది.. వాటిని ఎంకరేజ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలి. వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్ద ఎత్తున రావాలి. కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలి. యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుంది. దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు... మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలు వాటిని అభివృద్ధి చేయాలి. పాపికొండలు, గండికోట భారత్ కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుంది. జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలి. టూరిజం ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో పాటు మాన్యుమెంట్లను కూడా అభివృద్ధి చేయాలి. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుంది. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు. పులికాట్ సరస్సులో పర్యాటక ప్రాజెక్టును ప్రతిష్టాత్మక కంపెనీలకు అప్పగించి అభివృద్ధి చేయాలి. స్థానికుల్ని ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం చేయటం ద్వారా వేగంగా అభివృద్ధి జరుగుతుంది. జాతీయ రహదారులపై వే సైడ్ అమెనిటీస్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, నైట్ హాల్ట్ కోసం గదులు నిర్మాణం చేపడితే పెట్టుబడులు వస్తాయి. ఏపీఐఐసీ ద్వారా చేసే ల్యాండ్ అలాట్మెంట్ లో 5 ఎకరాల వరకూ కేటాయింపులు చేసేలా జిల్లా కలెక్టర్లకు ఆథరైజేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. విజయవాడలోని డిస్నీల్యాండ్, భవానీ ఐ ల్యాండ్ లను పర్యాటకంగా అభివృద్ధి చేద్దాం. అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేస్తాం. అమరావతిలో కంటెంట్ క్రియేషన్ చేసే వారిని ప్రొత్సహిస్తాం. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తాం. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# స్థలం కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధం..

(మొదటిపేజీ తరువాయి )

- డీవీడీలను అద్దెకు సమకూర్చే స్థాయి నుంచి ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా నెట్‌ఫ్లిక్స్ ఎదిగింది. ఫుడ్, ట్రావెల్, వారసత్వం, సంస్కృతి విషయాల్లో ప్రజలు నెట్‌ఫ్లిక్స్‌ను, హైదరాబాద్‌ను ప్రేమిస్తారు. ప్రపంచ వీక్షకులకు తెలంగాణను విశ్వవ్యాప్తం చేయడంలో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ ఫెసిలిటీ ఎంతో ఉపయోగపడుతుంది.- నెట్‌ఫ్లిక్స్ ఈ మధ్య కాలంలో స్పోర్ట్స్‌పై దృష్టిని సారించింది. స్పోర్ట్స్‌లో ఈ సంస్థ అతిపెద్ద బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ కాబోతుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అన్ని స్థాయిల్లో ట్యాలెంట్‌ను గుర్తించాలన్న లక్ష్యంతో క్రీడల పట్ల, క్రీడాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. మీకూ మాకూ ఎంతో సారూప్యత కలిగిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ - హైదరాబాద్ రెండూ కలిసి మంచి విజయాలను సాధించాలి.- నెట్‌ఫ్లిక్స్‌కు తెలంగాణ స్వాగతం పలుకుతోంది. ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తాం. భారత్, తెలంగాణ భవిష్యత్తులో ప్రపంచస్థాయి వినోదాన్ని అందిస్తాయనడానికి ఈ కార్యక్రమమే ఒక నిదర్శనం. మనం కలిసి భవిష్యత్తుపై బలమైన ముద్ర వేద్దాం... అని పిలుపునిచ్చారు.- ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐలైన్ స్టూడియో సీఈఓ జెఫ్ షపిరో గారు, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు గారు, సినీ నటుడు, నిర్మాత రాణా దగ్గుబాటి, తెలంగాణ ఫిలిం డెవల్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో పాటు నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఘనంగా అవనిగడ్డ పార్టీ కార్యాలయం నందు

# వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...





**- అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి, కనకదుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ కర్నాటి, యువనేత సింహాద్రి వికాస్ గార్లు...**
**- అవనిగడ్డ అభివృద్ధిపై దమ్ముంటే బుద్ధ ప్రసాద్ చర్చకు సిద్ధమా సవాల్ విసిరిన:-మాజీ ఎమ్మెల్యే సింహాద్రి...**
**- కూటమి 22నెలల పాలన మొత్తం అబద్ధాలు మోసాలు మాత్రమే ప్రజలకు చేసింది శూన్యం:-కనకదుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ కర్నాటి...**
**- కష్టాలు పోరాటాలలో నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ:-యువనేత సింహాద్రి వికాస్ గారు...**
**కృష్ణాజిల్లా**
**అవనిగడ్డ నియోజకవర్గం అవనిగడ్డ టౌన్ లక్ష్యం న్యూస్**

-ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా మాజీ శాసనసభ్యులు శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఎగురవేసి, దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి గారి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేసి స్వీట్ పంచి, అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన, అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, వైఎస్ఆర్సీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు, ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి గుడి మాజీ చైర్మన్ శ్రీ కర్నాటి రాంబాబు గారు, రమేష్ బాబు గారి తనయులు యువనేత సింహాద్రి వికాస్ గారు...-ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గారు, మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని ,16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దగ్గర నుంచి ప్రతిపక్షంలో ఉన్న అధికార పక్షంలో ఉన్న ప్రజల తరపున ప్రజలకు మేలు చేయడానికి ప్రజల కోసం పోరాడే పార్టీ అని, స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, మా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని, విమర్శించే స్థాయి తనకు లేదని, దమ్ముంటే అవనిగడ్డ అభివృద్ధిపై మీరు చేసింది ఏంటో బహిరంగ చర్చకు రావాలని, నేను ఒక్కడినే వస్తాను మీ గాంధీ క్షేత్రంలోని పెడదామని సవాల్ విసిరారు...-ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి గుడి మాజీ చైర్మన్ శ్రీ కర్నాటి రాంబాబు గారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింహాద్రి రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల సమక్షంలో ఇలా ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, వైఎస్ఆర్సిపి ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసిందని, ఈ కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ఈ రాష్ట్రంలో అరాచక పాలన తప్ప అభివృద్ధి సంక్షేమ పథకాలు లేవని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తుందని అన్నారు...-ఈ సందర్భంగా యువనేత సింహాద్రి వికాస్ గారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ 16 సంవత్సరాలు నేపథ్యం చూస్తే సుఖాలకంటే కష్టాలు ఎక్కువ అని, ఒకరకంగా చెప్పాలంటే కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, ఈ 16 సంవత్సరాలు పార్టీ జెండా మోస్తూ ఎన్ని కష్టాలైనా పార్టీకి అండగా నిలబడిన ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానికి, నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బంది పడిన మనోధైర్యాన్ని కోల్పోకుండా పార్టీని నడిపిస్తున్న మా అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, అభినందనలు ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఇంకా రెండున్నర సంవత్సరం తర్వాత మళ్లీ ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా పట్టాభిషేకం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, పేద ప్రజల సంక్షేమం కోసం రైతుల సంక్షేమం కోసం తన యొక్క పథకాలు ప్రవేశపెట్టి రైతులకు మేలు చేసిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, కొత్త బస్టాండ్ సబ్సిడీ రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రైతులకు మేలు చేసింది వైయ జగన్మోహన్ రెడ్డి గారిని, ఈ రాష్ట్రంలో రైతులకు న్యాయం చేసింది చంద్రబాబు నాయుడు గారిని, కచ్చితంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు...-అనంతరం సింహాద్రి రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో స్థానిక వంతెన సెంటర్ నందు గల దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు...-ఈ కార్యక్రమంలో వివిధ హోదాలోని ప్రజా ప్రతినిధులు, మండల మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలోని పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు...

## ఆరోగ్య సమస్యలతో కష్టపడే వారికి... కూటమి ప్రభుత్వం భరోసా

### :గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో పెద్ద ఎత్తున...జవీ=ఖీ చెక్కులు పంపిణీ
- అ93 బాధిత కుటుంబాలకు....రూ.55.50 లక్షల CMRF చెక్కులు అందించిన ఎమ్మెల్యే రాము
- గుడివాడలో రికార్డు స్థాయిలో... రూ.5.55 కోట్ల CMRF సహాయం బాధితులకు అందించాం: ఎమ్మెల్యే
- సర్వనాశనమైన వైద్య వ్యవస్థను సీఎం చంద్రబాబు గాడిలో పెడుతున్నారు: ఎమ్మెల్యే రాము

**గుడివాడ మార్చి 12 లక్ష్యం న్యూస్**

రాష్ట్రంలో ఆరోగ్య సమస్యలతో కష్టపడే ప్రతి ఒక్కరికి... కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటూ సహాయం అందిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గత ప్రభుత్వం వైద్య వ్యవస్థను సర్వనాశనం చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతున్నారన్నారు.గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో... నియోజకవర్గ పరిధిలోని 93 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.55.50 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాము మరియు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... గత ప్రభుత్వం సర్వ వ్యవస్థలతో పాటుగా వైద్య వ్యవస్థని నాశనం చేస్తే.... సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చక్కటి ప్రణాళికలతో వైద్య వ్యవస్థను గాడిలో పెట్టిందన్నారు.గత పాలకులు ఆరోగ్యశ్రీను పూర్తిగా నిర్వీర్యం చేసి, ప్రజలను కష్టాలపాలు చేశారని, సీఎంఆర్ఎఫ్ సహాయం మచ్చుకైనా కనిపించేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి 20 నెలల పాలనలో ఒక్క గుడివాడ నియోజకవర్గంలోని రూ.5.55 కోట్ల సీఎంఆర్ఎఫ్ సహాయ నగదును ఇచ్చామంటే రాష్ట్రవ్యాప్తంగా ఏ స్థాయిలో సహాయం అందిందో అర్థం చేసుకోవచ్చన్నారు .రాష్ట్రంలో పెద్ద ఎత్తున ా.ౢ.జ,ఎ.ౢ.జల నిర్మాణంతో పాటుగా, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి,గుడివాడ నియోజకవర్గం టిడిపి నాయకులు లింగం ప్రసాద్ , పంద్రాజు సాంబయ్య, యార్లగడ్డ సుధారాణి, చేకూరు జగన్మోహన్రావు,వసంతవాడ దుర్గారావు, నిమ్మగడ్డ సత్యసాయి,కడియాల గణేష్,తూము పద్మజ,సింగాల



రాధాకృష్ణ, మసిముక్కు వేణు,లోయ విజయ్, శ్రీ కొండలమ్మ దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్,ఉబ్బల వెంకటేశ్వరరావు, పట్టపు చిన్న,పోలాసి ఉమ్మయ్య, బొంబాయి శీను, వంగపండు ఆదినారాయణ, గొర్ల శ్రీలక్ష్మి, మెరుగు మాల బ్రహ్మయ్య,సయ్యద్ జబీన్, నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అవనిగడ్డ పార్టీ కార్యాలయం నందు వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...



**- అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి, కనకదుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ కర్నాటి, యువనేత సింహాద్రి వికాస్ గార్లు...**
**- అవనిగడ్డ అభివృద్ధిపై దమ్ముంటే బుద్ధ ప్రసాద్ చర్చకు సిద్ధమా సవాల్ విసిరిన:మాజీ ఎమ్మెల్యే సింహాద్రి...కూటమి 22నెలల పాలన మొత్తం అబద్ధాలు మోసాలు మాత్రమే ప్రజలకు చేసింది శూన్యం:-కనకదుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ కర్నాటి...**
**- కష్టాలు పోరాటాలలో నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ:-యువనేత సింహాద్రి వికాస్ గారు...**

**అవనిగడ్డ మార్చి 12 లక్ష్యం న్యూస్**

ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా మాజీ శాసనసభ్యులు శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఎగురవేసి, దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి గారి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేసి స్వీట్ పంచి, అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన, అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, వైఎస్ఆర్సీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు, ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి గుడి మాజీ చైర్మన్ శ్రీ కర్నాటి రాంబాబు గారు, రమేష్ బాబు గారి తనయులు యువనేత సింహాద్రి వికాస్ గారు...

ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గారు, మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని ,16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దగ్గర నుంచి ప్రతిపక్షంలో ఉన్న అధికార పక్షంలో ఉన్న ప్రజల తరపున ప్రజలకు మేలు చేయడానికి ప్రజల కోసం పోరాడే పార్టీ అని, స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, మా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని, విమర్శించే స్థాయి తనకు లేదని, దమ్ముంటే అవనిగడ్డ అభివృద్ధిపై మీరు చేసింది ఏంటో బహిరంగ చర్చకు రావాలని, నేను ఒక్కడినే వస్తాను మీ గాంధీ క్షేత్రంలోని పెడదామని సవాల్ విసిరారు...

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి గుడి మాజీ చైర్మన్ శ్రీ కర్నాటి రాంబాబు గారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింహాద్రి రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల సమక్షంలో ఇలా ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, వైఎస్ఆర్సిపి ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసిందని, ఈ కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ఈ రాష్ట్రంలో అరాచక పాలన తప్ప అభివృద్ధి సంక్షేమ పథకాలు లేవని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తుందని అన్నారు...ఈ సందర్భంగా యువనేత సింహాద్రి వికాస్ గారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ 16 సంవత్సరాలు నేపథ్యం చూస్తే సుఖాలకంటే కష్టాలు ఎక్కువ అని, ఒకరకంగా చెప్పాలంటే కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, ఈ 16 సంవత్సరాలు పార్టీ జెండా మోస్తూ ఎన్ని కష్టాలైనా పార్టీకి అండగా నిలబడిన ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానికి, నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బంది పడిన మనోధైర్యాన్ని కోల్పోకుండా పార్టీని నడిపిస్తున్న మా అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, అభినందనలు ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఇంకా రెండున్నర సంవత్సరం తర్వాత మళ్లీ ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా పట్టాభిషేకం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, పేద ప్రజల సంక్షేమం కోసం రైతుల సంక్షేమం కోసం తన యొక్క




పథకాలు ప్రవేశపెట్టి రైతులకు మేలు చేసిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, కొత్త బస్టాండ్ సబ్సిడీ రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రైతులకు మేలు చేసింది వైయ జగన్మోహన్ రెడ్డి గారిని, ఈ రాష్ట్రంలో రైతులకు న్యాయం చేసింది చంద్రబాబు నాయుడు గారిని, కచ్చితంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు...అనంతరం సింహాద్రి రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో స్థానిక వంతెన సెంటర్ నందు గల దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు...ఈ కార్యక్రమంలో వివిధ హోదాలోని ప్రజా ప్రతినిధులు, మండల మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలోని పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు...

## పదో తరగతి విద్యార్థులకు ఎస్ ఆర్ వై ఎస్ పి హైస్కూల్ ల పూర్వ విద్యార్థుల ఎగ్జామ్ ప్యాడ్ పెన్ స్కేల్ పెన్సిల్ బాక్స్ ల పంపిణీ





**చల్లపల్లి మార్చి 12 లక్ష్యం న్యూస్**

Srysp జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ాతీఎంజూ జూనియర్ కళాశాల లోని టెన్త్ క్లాస్ విద్యార్థులు 36 మందికి ఎగ్జామ్ ప్యాడ్, పెన్, స్కేల్, పెన్సిల్, బాక్స్, షార్పెనర్ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారం తో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాస్టర్ ాూణ ప్రసాద్, సెకండ్ హెడ్ మాస్టర్ రేణు ప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ లయన్ తగిరిశ సాంబశివరావు, పూర్వ విద్యార్థులు మోర్ల శివ, బొల్లా ఫణి, మేకా రామకృష్ణ, అబ్దుల్ జిలాని,దోనేపూడి రవి, ఆఫీస్ సూపరింటెండెంట్ TNVS శాస్త్రి గారు, ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు దోనేపూడి రామ్ భూపాల్ గారు మరియు తెనాలి శ్రీరాములు గారు పాల్గొనినారు

### బచ్చుపేట వెంకటేశ్వర స్వామి దేవస్థాన

## నూతన పాలకమండలి ప్రమాణం.



**మచిలీపట్నం మార్చి 12 లక్ష్యం న్యూస్**

స్థానిక బచ్చుపేటలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం నూతన పాలకమండలి చైర్మన్ గా ముత్తేవి రవికాంత్ ప్రమాణస్వీకారం చేశారు. పాలకమండలి సభ్యులుగా ఐనంపూడి రాజశేఖర్, తాడేపల్లి హరి గోపాల్ రావు,తోట లక్ష్మీకుమారి, బోయిన నాగలక్ష్మి, పిట్టా సౌమ్యశ్రీ, ఎం.లావణ్య, చలమల శెట్టి రామకృష్ణ గాంధీ, కొడాలి వెంకటేశ్వరమ్మ, ఆరెపల్లి దుర్గాభవాని,దేవరపల్లి చక్రవర్తి,ముత్తెవి కృష్ణప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, టిడిపి కార్పొరేటర్ దేవరపల్లి అనిత, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివీ ఫణి కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### చల్లపల్లి వేడుకల్లో పాల్గొన్న యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు





**చల్లపల్లి:లక్ష్యం న్యూస్**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చల్లపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య స్థానిక దళితవాడలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వికాస్ బాబు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాణాసంచా, టపాసులు పెంచి సంబరాలు చేశారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వికాస్ బాబు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో చల్లపల్లి జడ్పిటిసి సభ్యులు రాజులపాటి కళ్యాణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్ (శివ), పార్టీ దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లూరి శామ్యూల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోపిదేవి ద్వారకానాథ్, చల్లపల్లి మండల కన్వీనర్ శీరం వెంకట సత్యనారాయణ(నాని), మండల యూత్ అధ్యక్షులు వెనిగళ్ళ తారక జగదీష్, మండల మహిళా అధ్యక్షురాలు బొందలపాటి లక్ష్మీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెరుగు రమేష్, మండల ఉపాధ్యక్షులు మోతుకూరి ఏడుకొండలు, కొమ్ము డేవిడ్, పాగోలు నాగ సీతారామరావు, లక్ష్మీపురం యూత్ అధ్యక్షుడు నజీర్, మాజేరు సర్పంచ్ కల్లేపల్లి లక్ష్మీప్రసాద్, మైనార్టీ నాయకులు జానీ, మహిళా నాయకులు పరుచూరి కుసుమ, పార్టీ నాయకులు కొల్లూరు ముద్దు కృష్ణ, కొల్లూరు కృష్ణ, కోట అంజిబాబు, ఎర్ర గంగాధరరావు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, మంగళాపురం రమేష్, ముచ్చు భాను, జగన్, మట్టా సుబ్బయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్యం న్యూస్ :మచిలీపట్టణం నియోజకవర్గం బందరుకోట పరిధిలోని రాజారత్నపురంలో గురువారం శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో శిలా రాజగోపుర శిఖర ప్రతిష్టా మహోత్సవం వైభవంగా జరిగింది. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొని కోదండ రామస్వామిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు.



# గర్భాశయ కేన్సర్ నివారణకు హెచ్ పివి వ్యాక్సిన్ : డాక్టర్ షేక్ ఇమ్రాన్ భాష

తెనాలి మార్చి 12 (లక్ష్యం న్యూస్)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి,తెనాలి ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ఈరుగుల అన్నపూర్ణ ఆదేశాల ప్రకారం తెనాలి పురపాలక సంఘ పరిధిలోని నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్రం నందు గురువారం 14 సంవత్సరంలు నిండిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్ పి వి ) వ్యాక్సిన్ వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమ్రాన్ భాష బాలికలకు వ్యాక్సిన్ పై అవగాహన కలిగించి, వ్యాక్సిన్ వేసి ప్రారంభించినారు. రాబోయే రోజులలో గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధుల నివారణ కోసం 14 సంవత్సరములు బాలికలకు తప్పనిసరిగా హెచ్ పివి వ్యాక్సిన్ చేయించుకోవాలన్నారు.ఈవ్యాక్సిన్ ప్రస్తుతం మార్చి 2011 నుండి 10 మార్చి 2012 లోపల జన్మించిన ఆడపిల్లలకు మాత్రమే ఈ వ్యాక్సిన్ వేయిచున్నట్లు తెలిపారు.వ్యాక్సిన్ పై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, వ్యాక్సిన్ తీసుకోవడం వలన ఎటువంటి అనారోగ్యం రాదని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. వ్యాక్సిన్ తీసుకొనక ముందు బాలికలు తప్పనిసరిగా అల్పాహారం కానీ , భోజనం కానీ చేసి ఉండాలని సూచించారు. వారంలో సోమవారం నుండి శనివారం వరకు వారంరోజులపాటు ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్దేశించిన క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులైన బాలికలకు బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు టీకా యొక్క ప్రాముఖ్యతపై వివరిస్తూ తల్లిదండ్రుల అంగీకారంతోనే టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య




విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి,హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు చంద్రమ్మ , సుమతి,అక్కమ్మ, ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది హరికృష్ణ , రాము ,స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అధికారులకు సహకరించాలి

**- చల్లపల్లి మండలంలో వేగవంతంగా సాగుతున్న ఇంటి పన్నుల వసూళ్లు**

**- డిప్యూటీ ఎంపీడీవో మేకల బాలాజీ**

**చల్లపల్లి మార్చి 12 లక్ష్యం న్యూస్**

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చల్లపల్లి మండలంలో ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతంగా జరుగుతున్నాయని ఇంటి పన్నుల బకాయిలను చెల్లించి పంచాయతీ అధికారులకు సహకరించాలని చల్లపల్లి మండల డిప్యూటీ ఎంపీడీవో మేకల బాలాజీ తెలిపారు గురువారం ఉదయం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చల్లపల్లి మండలంలో 11 పంచాయతీలలో ఇంటి పన్నుల వసూళ్లపై పంచాయతీ అధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టిని మళ్లించి ఎక్కడకక్కడ టీమ్స్ గా ఏర్పడి వసూళ్లు చేయడం జరుగుతుందన్నారు మండలంలోని అన్ని పంచాయతీలలో ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతంగా జరుగుతుండగా 5 పంచాయతీలు నూటికి నూరు శాతం వసూళ్లు చేసినట్లు చెప్పారు నూటికి నూరు శాతం వసూలు చేసిన పంచాయతీలు అముదాలంక నడకుదురు వక్కల గడ్డ వె







లివోలు యార్లగడ్డ పంచాయతీలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు ప్రతి గ్రామంలో టీం లను ఏర్పాటు చేసి ఇంటి పనుల వసూళ్లు నూటికి నూరు శాతం అన్ని పంచాయతీలో వసూలు చేసేలా ప్రయత్నం జరుగుతుందన్నారు ఒక ప్రక్కన ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేస్తూ మరో ప్రక్కన మండలంలో జరుగుతున్న ఇంటి పన్నుల వసూళ్ల ను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు ఇంటి పనుల వసూళ్లపై పంచాయతీ సచివాలయ అధికారులతో సిబ్బందితో సమీక్ష సమావేశాలు నెరవేస్తూ లక్ష్యం చేదించేలా కృషి జరుగుతుందన్నారు

# ప్రజా పోరాటమే ఊపిరిగా 15 ఏళ్ల వైయస్సార్సీపీ ప్రస్థానం

**- కక్ష సాధింపులకు భయపడేదేలేదు**

**- ప్రజల తరపున నిరంతర యుద్ధం**

**: స్పష్టం చేసిన వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ జూపూడి ప్రభాకరరావు**

**తాడేపల్లి లోని వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ, రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు**

**- అక్రమ కేసులు, వేధింపులు వైయస్సార్సీపీకి కొత్త కాదు**

**- అయినా ప్రజల పక్షాన పోరాటం ఆగదు**

**- ప్రజలు మెచ్చిన పాలన వైయస్.జగన్ ది**

**- గ్రామ స్వరాజ్యం తెచ్చిన ఘనత జగన్ దే**

**- కూటమి పాలనలో రాజ్యమేలుతున్న దోపిడీ**

**- అన్ని రంగాల్లోనూ తిరోగమనం**

**- దోపిడీయే కూటమి పరమావధి**

**- మళ్ళీ పాదయాత్రతో ప్రజల వద్దకు జగన్**

**- కూటమి ప్రభుత్వ మెడలు వంచడం ఖాయం**

**- తేల్చి చెప్పిన జూపూడి ప్రభాకరరావు**

తాడేపల్లి: లక్ష్యం న్యూస్

దివంగత నేత వైయస్.రాజశేఖర రెడ్డి ఆశయ స్ఫూర్తితో, వైయస్ జగన్ నాయకత్వంలో సాగుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయాణం పేదవాడి సొంతం అని పార్టీ జనరల్ సెక్రటరీ జూపూడి ప్రభాకరరావు స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్ని కుట్రలు, కుతంత్రాలు ఎదురైనా ప్రజల అభిమానంతో వైయస్.జగన్ నేతృత్వంలో వైయస్సార్సీపీ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకుందని హర్షం వ్యక్తం చేశారు. నాడు మహానేత వైయస్సార్ మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన 700 కుటుంబాలను ఓదార్చడానికి వైయస్.జగన్ సిద్దపడితే.. అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డంకులు సృష్టించినా, జైల్లో పెట్టి వేధించినా ప్రజల కోసం ఆయన వెనకడుగు వేయలేదని, అదే పోరాట పటిమ నేటికి పార్టీకి బలమన్నారు. "వైయస్సార్ అభివృద్ధి, సంక్షేమ పాలనను గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేల ఏర్పాటు ద్వారా గ్రామస్థాయికి తీసుకెళ్లిన వైయస్.జగన్ మహాత్ముని గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసి దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. 2019-24 మధ్య సాగిన వైయస్.జగన్ పాలన ప్రజా పరిపాలనకు నిలువుటద్దం" అని జూపూడి కొనియాడారు. కానీ గత 22 నెలల కూటమి పాలన ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి పనికీ ఒక రేటు కట్టి దోపిడీ చేస్తున్నారని, ప్రజా సమస్యలను గాలికొదిలేశారని మండిపడ్డారు. అమరావతిలో పేదలకు ఇచ్చిన పట్టాలను 'డెమోగ్రాఫిక్ ఇంబాలెన్స్' పేరుతో రద్దు చేయడం కూటమి ప్రభుత్వ పెత్తందారీ ఆలోచనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. వైయస్సార్సీపీ ఎప్పుడూ ప్రజలను నమ్ముకున్న పార్టీ అని, మళ్ళీ ప్రజా పోరాట మార్గాన్నే ఎంచుకుంటుందని ప్రకటించిన జూపూడి ప్రభాకరరావు.. అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా ప్రజలకు అందించిన వైయస్ జగన్ తిరిగి అదే పాలనను అందించేందుకు అండగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

ఘనంగా వైయస్సార్సీపీ ఆవిర్భావ వేడుకలు...

వైయస్.రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన మరణాన్ని జీర్ణించుకోలేక దాదాపు 700 మంది ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాలను ఓదార్చడానికి వెళ్తానని చెబితే... అప్పటి రాష్ట్ర, కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు అంగీకరించలేదు. అయినా ఇచ్చిన మాటమీద నిలబడి ప్రజలదగ్గరకు ఓదార్పు యాత్ర వచ్చారు. ఆ క్రమంలో అది 2011 మార్చి 11న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీగా కాకినాడ దగ్గర జగ్గంపేటలో ప్రకటించి, మార్చి 12 వైయస్సార్ సమాధి వద్ద జెండా ఆవిష్కరించి నేటికి 15 ఏళ్లు పూర్తయ్యాయి. కాలం గడిచే కొద్ది వస్తున్న మార్పుల్లో మార్చి 12, 2011 నుంచి రాష్ట్ర ప్రజలతో అనుబంధం పెనవేసుకుంది.

వైయస్సార్ స్ఫూర్తిగా సాగించిన వైయస్సార్సీపీ ప్రయాణంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంది. చివరకు వైయస్.జగన్ ను కూడా జైల్లో పెట్టి వేధించింది. మాట కోసం నిలబడ్డ వైయస్.జగన్ పై సాధిస్తున్న కక్ష రాజకీయాలను గ్రహించిన ప్రజలు ఆయనకు అండగా నిలబడ్డారు. ఇవాళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైయస్.జగన్ వైయస్సార్సీపీ జెండా ఆవిష్కరించారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ, మండలం లోనూ గ్రామగ్రామాన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నాం.

వైయస్సార్ ఆలోచనలే - వైయస్సారీపీ విధానాలుగా...

వైయస్.రాజశేఖర రెడ్డి ఆలోచనా విధానాన్నే వైయస్.జగన్ ఆచరణగా చేసుకుని 2019-24 వరకు ప్రజాపరిపాలన చేశారు. వైయస్సార్ పాలనలోని అభివృద్ధి, సంక్షేమానికి కొనసాగింపే వైయస్.జగన్ పాలనలో ఆచనలో చేసి చూపించారు. దేశం మొత్తం వైయస్.జగన్ పాలనవైపు చూసింది. నూతన రాష్ట్రంగా ఉన్న ఏపీలో.. సీనియర్ నాయకుడు అని చెప్పుకుంటున్న చంద్రబాబు కంటే మిన్నగా... పాలనలో వినూత్నంగా సంక్షేమ రాష్ట్రంగా వైయస్.జగన్ పాలన చేశారు. మహాత్ముని గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసే దిశలో భాగంగా గ్రామాల్లో ఆర్బీలేకలు, గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు చేయడం ద్వారా పాలనను గ్రామస్థాయికి అందించిన ఘనత వైయస్.జగన్ కే దక్కుతుంది. ఇది దేశానికే రోల్ మోడల్ గా నిలిచింది. ప్రజాపరిపాలన ఇంటే ఇలా ఉంటుందని చేసి చూపించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది.

పాలనలో నాటికీ -నేటికీ ఇదే తేడా..

రాజకీయాలకు కొత్తగా వచ్చినా, కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఐదేళ్లు ముఖ్యమంత్రిగా వైయస్.జగన్ పరిపాలన ఏంటో చేసి చూపించారు. వైయస్.జగన్ పాలన చూసిన తర్వాత 22 నెలలుగా కూటమి పేరుతో చంద్రబాబు ప్రభుత్వం ప్రజావ్యతిరేక కూటమిగా మారి ప్రజల విశ్వాసాలను దెబ్బతీసింది. 2024-26 వరకు రెండేళ్ల పాటు సుధీర్ఘ అనుభవం ఉందని చెప్పుకుంటున్న చంద్రబాబుకు, మూడు పార్టీల కూటమినేతలకు ప్రజాపాలన చేతకావడం లేదు. ప్రభుత్వంలో ఇప్పుడు ప్రతి పనికీ ఒక రేటు కట్టి... అది చెల్లిస్తే ఏ పనైనా అవుతుందన్న దోపిడీ మీద ప్రజలు మాట్లాడుకుంటున్న దుస్థితి నెలకొంది.

వైయస్.జగన్ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 56 శాతం పదవులు, వివిధ రకాల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే కట్టబెట్టి దేశంలోనే రూల్ మోడల్ గా నిలిచారు. పేదలను అప్ లిఫ్ట్ చేయడంలోనూ, ప్రాంతాల మధ్య వ్యత్యాసాలను గుర్చించి అందుకు అనుగుణంగా పరిపాలన సాగించిన వైయస్.జగన్ ప్రభుత్వానికి, దోపిడీయే పరమావధిగా సాగుతున్న కూటమి పాలనకూ మధ్య తేడాను ప్రజలు చాలా స్పష్టంగా అర్థం చేసుకున్నారు. రాజధాని ప్రాంతంలో వైయస్.జగన్ హయాంలో 51 వేల మందికి పట్టాలిచ్చి ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపడితే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీలు రాజధాని ప్రాంతంలో ఉండడానికి వీల్లేదు డెమొగ్రఫిక్ ఇంబేలన్స్ వస్తుందని ఆ పట్టాలను రద్దు చేసింది. రాజధాని అంటే చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ లా ఉండాలని కోరుకుంటారు తప్ప.. కేవలం కొంతమందికే పరిమితం అన్నట్టు వ్యవహరించడం సరికాదు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పై పోరుబాట...

వైయస్సార్సీపీ చాలా స్పష్టంగా రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాటం చేయాల్సిన ఆవశ్యకతను మా పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ ప్రజలకు తెలియజెప్పారు. వైయస్సార్సీపీ ప్రజలను మాత్రమే నమ్ముకుంది.. ఆ ప్రజలతోనే ప్రజలకోసమే పాటుపడుతుంది. ప్రజలు సైతం ఇదే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వైయస్సార్ తర్వాత వైయస్.జగన్ మాత్రమే ప్రజారంజకమైన పాలన చేశారు తప్ప... 2014-19 మధ్య, తాజాగా 2024 నుంచి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదలకు అందుబాటులో ఉండడం లేదని స్పష్టం చేస్తున్నారు. వారి అభిప్రాయాలను గౌరవిస్తూ... వైయస్సార్సీపీ తిరిగి పోరాట మార్గాన్నే ఎంచుకుంటుందని వైయస్.జగన్ ఇప్పటికే స్పష్టం చేశారు. తిరిగి 2027 తర్వాత పాదయాత్ర ద్వారా ప్రజలమధ్య పూర్తిగా ఉండి, వారి తరపున ప్రశ్నించనున్నారు. 15 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన వైయస్సార్సీపీకి ప్రజల తరపున పోరాటమే ఊపిరిగా ముందుకు నడుస్తోంది. 2019 వరకు ప్రజా సమస్యల మీద వారి మధ్యే ఉండి వైయస్.జగన్ చేసిన పోరాటాల ఫలితంగానే 2019లో 51 శాతం మంది ప్రజలు ఆయన వెనుకే నిలబడి 151 సీట్లు ఇస్తే.. ప్రజలు శెభాష్ అనేలా ఆయన పాలన సాగించారు.

తిరోగమన దిశలో కూటమి పాలన...

కానీ ఇవాళ మూడు పార్టీల కూటమి కలిసినా.. వైయస్.జగన్ పాలనకు ఏమాత్రం సరితూగడం లేదన్నది ప్రజల భావన. ముగ్గురు కలిసినా, ఎంతో అనుభవం ఉందని చెప్పుకుంటున్న నేతలున్నా కూడా ఇవాళ పాలనలో, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో తిరోగమన దశలో ఉన్నారు. ఈ నేపథ్యంలో 15వ ఆవిర్భావ దిశగా వైయస్సార్సీపీ, వైయస్.జగన్ పేద ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నాం. ప్రజల ఆలోచనలకు దూరంగా వెళ్లిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు రానున్నాయి. ప్రజా పోరాట మార్గంలో వైయస్సార్సీపీ, వైయస్.జగన్ ప్రజల ముందుకు రానున్నారు. ప్రజాకంఠకులైన పాలకుల మెడలు వంచడం ఖాయం. కక్ష సాధింపు రాజకీయాలతో వైయస్సార్సీపీ నేతలను జైళ్లలో పెట్టినా, కేసులు పెట్టినా ఈ పోరాటం ఆగదు. సవాళ్లు వైయస్సార్సీపీకి కొత్తకాదు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చూసిన రాష్ట్ర ప్రజలకు మరలా వారి అంచనాలను ముందుకు తీసుకెళ్లి అదే పాలనను వారికి అందించేందుకు వైయస్.జగన్ ముందుకు కదులుతున్నాడు. ఆయనకు అండగా ఉండేందుకు ప్రజలకు కూడా సిద్దంగా ఉన్నారు. ప్రజా ఉద్యమాలను నిర్మించే క్రమంలో వైయస్సార్సీపీ ముందుంటుంది. ప్రజల తరపున పోరాటాలకు వెనుతిరిగే ప్రసక్తే లేదన్నది మా నాయకుడు వైయస్.జగన్ ఆలోచనలు వైయస్సార్సీపీ శ్రేణులు ముందుకు తీసుకెళ్లే క్రమంలో మీ ఆశీర్వచనాలు అందించాలని జూపూడి ప్రభాకరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దక్షిణ చిరువోలంక మేడిలంక బచ్చు మురళి కుమార్తె వివాహం సందర్భంగా పెళ్ళి కుమార్తె చేసే వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు





## యాసం చిట్టిబాబు వారి మిత్ర బృందం

ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ గారు, గుడివాక శివరావు గారు, చందన నరసింహారావు గారు, కృష్ణ జిల్లా రాజ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ గారు,ఏఎంసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్ గారు, జూఖుఎం చైర్మన్స్ యలవర్తి చిన్న గారు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ గారు, సనకా బాలకృష్ణ, పీరాటి రాంబాబు గారు,రాజులపాటి తాండవ కృష్ణ, బచ్చు శ్రీనివాసరావు,ఆది శివాజీ,కమ్మిలి సాయి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ కేంద్ర మంత్రి కావూరికి అవనిగడ్డ ఎమ్మెల్యే నివాళి







**అవనిగడ్డ: మార్చి 12 లక్ష్యం న్యూస్**

మాజీ కేంద్ర మంత్రి, పూర్వపు మచిలీపట్టణం లోక్ సభ సభ్యులు కావూరి సాంబశివరావుకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నివాళులు అర్పించారు. గురువారం ఉదయం హైదరాబాదులోని కావూరి స్వగృహంలో సాంబశివరావు పార్థివదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కావూరి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కావూరితో తమ కుటుంబానికి సుదీర్ఘ కాలంగా ఉన్న అనుబంధం స్మరించుకున్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టకు 1లక్ష విరాళం అందజేసిన ట్రినిటీ హాస్పిటల్ యాజమాన్యం.



**లక్ష్యం న్యూస్( నాయుడుపేట )మార్చి-12**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, జనం మరవలేని నాయకుడు, విశ్వ,విఖ్యాత,నట సౌర,బౌమా పద్మశ్రీ,తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన తెలుగుజాతి ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని నాయుడుపేట పట్టణంలోని సి.ఎస్ తేజ సెంటర్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సందర్భంగా శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని ట్రినిటీ హాస్పిటల్ యాజమాన్యం ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ ఆధవరం నాగూరయ్య, వారి కుమారులు డాక్టర్ సందీప్,డాక్టర్ అనుదీప్ కుటుంబ సభ్యులు కలుసుకుని తమ వంతు విరాళంగా లక్ష రూపాయలను నాయుడుపేట పట్టణ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు, షేక్ 786రఫీ కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ నా గురయ్యా మాట్లాడుతూ ఒక ప్రత్యేక గుర్తింపు,గౌరవాన్ని తెచ్చిపెట్టి,2.కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలతో పేదల పాలిట దేవుడుగా నిలబడమే కాకుండా ఒక ప్రజానేత సంస్కర్తగా రాజకీయాల్లో విప్లమాత్మకంగా మార్పులు తెచ్చిన యుగపురుషుడు నందమూరి రామారావు విగ్రహ ప్రతిష్టకు మా వంతు లక్ష రూపాయలు ఇవ్వటంతో మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు..

## ప్రజా సమస్యలకు పరిష్కారమే లక్ష్యం

### - మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'ప్రజా వేదిక'



**గుంటూరు, మంగళగిరి, మార్చి 12:లక్ష్యం న్యూస్**

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ సలహా మండలి చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. భూమి, సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలు తదితర అంశాలపై పలువురు వినతిపత్రాలు సమర్పించారు.ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న నాయకులు సంబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపే వేదికగా ప్రజా వేదిక కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని వారు పేర్కొన్నారు.

# కావూరి మృతికి బుద్ధప్రసాద్ సంతాపం

**అవనిగడ్డ: మార్చి 12 లక్ష్యం న్యూస్**

మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మరణం పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన రాజకీయ ఉన్నతికి తోడ్పడిన వారిలో ప్రధములు కావూరి సాంబశివరావు అని తెలిపారు. తాను జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి అధిష్టించడంలో వారి పాత్ర ప్రాముఖ్యమైనదన్నారు. తన తండ్రి మండలి వెంకట కృష్ణారావుకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, వారి మెడ్విన్ ఆసుపత్రిలో చికిత్స చేయించారని, అక్కడే కృష్ణారావు తుదిశ్వాస విడిచారని బుద్ధప్రసాద్ గుర్తు చేసుకున్నారు. అవనిగడ్డలో ఏ కార్యక్రమం జరిగినా సాంబశివరావు వచ్చేవారని, అనారోగ్యంతో ఉన్నప్పటికీ, తన కుమారుడు వెంకట్రామ్ వివాహానికి వచ్చారని తెలిపారు. తన పట్ల కావూరి చూపిన ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. కావూరి మృతితో తాను ఒక హితైషిని కోల్పోయినట్లు తెలిపారు. వారికి ఆత్మ శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పురిటిగడ్డ పీహెచ్సీలో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

**చల్లపల్లి మార్చ్ 12 లక్ష్యం న్యూస్:**
గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం చల్లపల్లి మండలం పురిటిగడ్డ పీహెచ్సీలో బుధవారం ప్రారంభించారు. పీహెచ్సీ పరిధిలో 222 మంది 14 ఏళ్ల బాలికలు ఉండగా, మొదటి విడతగా 122 వ్యాక్సిన్లు వచ్చాయి. ఈ కార్యక్రమాన్ని ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వైద్యాధికారి డాక్టర్ శివరామకృష్ణలు పర్యవేక్షించారు. జడ్పీ హైస్కూల్ విద్యార్థినిలతో వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ భరణి, ఫార్మసిస్ట్ అందె శ్రీనివాసరావు, ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వాక్సినేషన్ సిద్ధం





**టంగుటూరు మార్చి 12 లక్ష్యం న్యూస్:**
ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హెచ్ పి వి వ్యాక్సిన్ ను గురువారం టంగుటూరు ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రారంభించినట్లు డాక్టర్ జగన్నాథం నాగేశ్వరరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలు పూర్తికాని బాలికలకు అందించే ఈ వ్యాక్సిన్ భవిష్యత్తులో మహిళలకు రాబోయే గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షిస్తుందని తెలిపారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ ను నివారించే ఈ వ్యాక్సిన్ ను సైన్స్ పరంగా గార్డసిల్ 4 గా పిలుస్తారనీ, వాడుకలో హెచ్ పి వి వ్యాక్సిన్ గా ప్రాచుర్యంలో ఉందన్నారు. ఈ వ్యాక్సిన్ ను గురువారం టంగుటూరు పిహెచ్సిలో స్థానిక సర్పంచ్ యం.మమత, వైద్యులు జి బాలాజీ అశోక్ లు ప్రారంభించినట్లు పిహెచ్ సి ఇంచార్జ్ డాక్టర్ జగన్నాథం నాగేశ్వరరావు తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ అందుకోవాల్సిన బాలికలు టంగుటూరు పరిధిలో 239 మంది కొనిజేడు పరిధిలో 184 మంది ఉన్నట్లుగా సర్వేలు వెల్లడించినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ వ్యాక్సిన్ టంగుటూరు ప్రాథమిక వైద్య కేంద్రంలో ఈరోజు నుండి మూడు నెలల పాటు అందుబాటులో ఉంటుందని అర్హత కలిగిన అనగా 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన ప్రతి బాలికకు వారి తల్లిదండ్రులు వ్యాక్సిన్ వేయించి భావితరంలో రాబోయే గర్భస్థ క్యాన్సర్ నివారణకు నాంది వచనం పలకాలని డాక్టర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ వ్యాక్సినేషన్ వలన సదరు బాలికలకు రాబోయే కాలంలో ఎటువంటి గర్భస్థ క్యాన్సర్ సమస్యలు తలెత్తవని డాక్టర్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ వ్యాక్సిన్ పై పూర్తి అవగాహన కలిగి ఉండి వ్యాక్సిన్ ను వారి వారి బిడ్డలకు వేయించాలని అన్నారు. కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ ఎం. మమత, స్థానిక వైద్య బృందం, సిబ్బంది వ్యాక్సినేషన్ అందుకున్న బాలికలు, వారి తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు. **ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్... చికిత్స కన్నా నివారణ ముఖ్యం.**

# ఈ ప్రొక్యూర్మెంట్, సీల్ట్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు



**పెదకాకాని, మార్చి 12. లక్ష్యం న్యూస్ :**
పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి 2026,2027 ఆర్థిక సంవత్సరమునకు వివిధ లైసెన్సు హక్కులకు, దేవస్థానమునకు వివిధ వస్తువులు సరఫరా చేయు లైసెన్సు హక్కులకు గురువారము ఉదయం గం.11.00 నుండి దేవస్థాన కళ్యాణమండపములో దేవదాయశాఖ సహాయకమీషనరు టి. సుభద్ర పర్యవేక్షణలో ఇ ప్రొక్యూర్మెంట్, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు జరిగాయఅని. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు తెలిపారు.
భక్తులచే శ్రీ స్వామి, అమ్మవార్లకు సమర్పించిన చీరలు, ధోవతులు వగైరా వస్త్రములు సేకరించుకొను లైసెన్సు హక్కులను ఒక సంవత్సరము కాలపరిమితికి మొదటి సారిగా సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము నిర్వహించగా రూ.6 లక్షలు ఆదాయము వచ్చినట్లు తెలిపారు. 20 ఐటములకు సీల్డెటెండరు కమ్ బహిరంగ వేలము నిర్వహించగా 19 ఐటములకు పూర్తి కాబడియున్నవని మిగిలిన ఒక ఐటమునకు తిరిగి సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాట నిర్వహించుట జరుగునని తెలిపారు.ఐ

# యం.నిడమలూరు కి ట్రాక్టర్ మంజూరు





**కొండేపి మార్చి 12 లక్ష్యం న్యూస్:**
స్వచ్ఛ భారత్ లో భాగంగా కొండేపి నియోజకవర్గం లోని టంగుటూరు మండల పరిధి యం. నిడమలూరు గ్రామ పంచాయతీలో చెత్త తొలగింపుకి ట్రాక్టర్ విత్ ట్రక్ ను కూటమి ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందిని పంచాయతీ శాఖ అధికారులు తెలిపారు. కాగా ఈరోజు గురువారంసదరు చెత్త తరలింపు వాహనాన్ని లాంచనం గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ గ్రామ అధ్యక్షులు కాకుమాని శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కాకుమాని సురేష్ లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన రంగారావు టీడీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి వెంకయ్య, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'పదిలం' గా "పది" పరీక్షలు నిర్వహిస్తాం.



**- జిల్లాలోని మూడు డివిజన్ల లో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి.**
**- మెరుగైన స్థానంలో కృష్ణా జిల్లాను నిలబెడతాం.**
**- ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటి వరకు "పది" పరీక్షల నిర్వహణ.**
**- కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు.**

**మచిలీపట్నం మార్చి 11 లక్ష్యం న్యూస్**
పదవ తరగతి పరీక్షలు ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్ణయించిన షెడ్యూల్ మేరకు నిర్వహించడం జరుగుతుందని కృష్ణాజిల్లా డీఈవో యువి సుబ్బారావు గురువారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో తెలిపారు. పదవ తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తామని, పరీక్షలకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

మూడు డివిజన్ల లో ఏర్పాట్లు పూర్తి:
కృష్ణాజిల్లాలో మూడు డివిజన్ల యిన మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు,డివిజన్ల లో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు, పరీక్షా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు తమ హాల్ టికెట్లను చూపి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో వారి ఇంటి వద్ద నుండి పరీక్షా కేంద్రం వరకు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి ఇంటికి చేరడానికి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం చేయవచ్చని తెలిపారు. వారి హాల్ టికెట్లు చూపించి ఈ ప్రయాణం చేయవచ్చన్నారు.

వందరోజుల యాక్షన్ ప్లాను సత్ఫలితాలు ఇస్తుంది:
కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశానుసారం
గత సంవత్సరము నవంబర్ చివర్లో ప్రారంభించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలు ఇస్తోందని, ఇది తన ప్రగాఢ విశ్వాసం అని డిఈఓ తెలిపారు. జిల్లాలో అన్ని డివిజన్ల లో ఈ వంద రోజుల్లో దాదాపు అన్ని పాఠశాలలను పర్యవేక్షించడం జరిగిందని గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరము మెరుగైన ఫలితాలు సాధిస్తామని సుబ్బారావు ధీమా వ్యక్తం చేశారు.వంద రోజులు యాక్షన్ ప్లాన్ వల్ల విద్యలో వెనుకబడ్డ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని, తద్వారా ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులుగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగస్వాములై అంకితభావంతో పని చేసినందుకు డీఈవో అభినందించారు. అలాగే జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు కూడా వంద రోజులు యాక్షన్ ప్లాన్ చిత్తశుద్ధితో అమలు జరిగేలాగా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను మెరుగైన ఫలితాలు సాధించే దిశగా జిల్లాగా నిలబెట్టాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి:
జిల్లాలో మచిలీపట్నం డివిజన్లో 173 పాఠశాలలు, గుడివాడ డివిజన్లో 118 పాఠశాలలు, ఉయ్యూరు డివిజన్లో 120 పాఠశాలలు మొత్తం జిల్లాలో 411 పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కేంద్రాలలో మచిలీపట్నం డివిజన్ నుండి 7,692 మంది రెగ్యులర్ విద్యార్థులు, 264 మంది ప్రైవేటు విద్యార్థులు మొత్తం 7,956 మంది పరీక్షకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ డివిజన్లో 13 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుడివాడ డివిజన్లో 118 పరీక్ష కేంద్రాల్లో 6,462 మంది రెగ్యులర్ విద్యార్థులు, 341 మంది ప్రైవేట్ విద్యార్థులు కలిపి మొత్తం 6,803 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ డివిజన్లో తొమ్మిది స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. ఉయ్యూరు డివిజన్లో 120 పరీక్షా కేంద్రాలలో 7,142 మంది రెగ్యులర్ విద్యార్థులు, 331 మంది ప్రైవేట్ విద్యార్థులు మొత్తం 7473 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ డివిజన్లో 07 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. కృష్ణాజిల్లాలో మొత్తం 22,232 మంది విద్యార్థినీ విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరవుతున్నట్లుగా తెలియజేశారు. జిల్లాలో మొత్తం 29 స్టోరేజ్ పాయింట్ల నుండి ప్రశ్నాపత్రాలు, గోప్యమైన సామాగ్రి పంపిణీ కోసం 10 రూట్లు గుర్తించి 20 మంది రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 55 సి క్యాటగిరి సెంటర్లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు.
205 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 205 మంది డిపార్ట్మెంట్ అధికారులను, ఇంకనూ అదనపు చీఫ్, డిపార్ట్మెంట్ అధికారులను నియమించినట్లుగా తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల కొరకు 51 మంది అదనపు జాయింట్ కస్టోడియన్ లని నియమించినట్లుగా తెలిపారు.1,562 మంది ఇన్విజిలేటర్లు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. విద్య రెవెన్యూ పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో 5 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఏ విధమైన కాపీయింగ్ చర్యలు చేపట్టకుండా ఇన్విజిలేటర్లు పారదర్శకంగా పనిచేయాలని, ఏదైనా కేంద్రంలో అనుకోని అవాంఛనీయ సంఘటనలు జరిగితే సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారి, ఇన్విజిలేటరు పూర్తి బాధ్యత వహించాలన్నారు. సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా త్రాగునీటి వసతి ఏర్పాటు చేసినట్లు, ఆయా పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను కూడా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలను పరిశీలించడం జరుగుతుందని, ఆకస్మిక పర్యటనలు చేస్తానని తెలిపారు. నిర్దేశించిన టైం టేబుల్ ప్రకారం ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు 50 నిమిషాల ముందే ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని డీఈవో అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అలజడులు అసాంఘిక సంఘటనలు జరగకుండా పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేలాగా ఆయా సెంటర్ల సిబ్బంది పూర్తి బాధ్యత వహించి జిల్లాను మంచి స్థానంలో నిలబెట్టాలని సిబ్బందికి సుబ్బారావు సూచించారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా "పది" పరీక్షలు వ్రాయాలని వారికి శుభాభినందనలు తెలిపారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఓ విద్యార్థికి హామీ ఇచ్చారు... నిలబెట్టుకున్నారు...

## - నారా లోకేష్ హామీ తో రూపుదిద్దుకున్న ఒప్పిచర్ల స్కూల్ ప్రధాన రహదారి





**కారంపూడి . మార్చి 12 (లక్ష్యం న్యూస్)**
గత సంవత్సరం పదవ తరగతిలో పల్నాడు జిల్లా, కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన అంగడి పావని చంద్రిక స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 600మార్క్ లకు 598 సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అమరావతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమావేశంలో పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామానికి చెందిన పావని చంద్రిక నారా లోకేష్ తో మాట్లాడుతూ స్కూల్ కి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా ఉండటంతో.. ఏ ప్రభుత్వం వచ్చినా రహదారిని పట్టించుకోవడం లేదంటూ లోకేష్ తో ఆ విద్యార్థి వాపయ్యారు. వర్షం పడితే స్కూల్ కు ఉపాధ్యాయులు రావడానికి కూడా వీలు లేకుండా ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని అన్నారు. అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారిలో పలుమార్లు ఉపాధ్యాయులు నడిచే క్రమంలో జారి కిందపడిన ఘటనలు మరెన్నో పునరావతం అయ్యాయని నారా లోకేష్ కూ ఆ విద్యార్థి బాధను వ్యక్తపరిచారు. అలాగే వర్షం పడితే స్కూల్ కి రావడానికి కూడా రహదారి పై నడిచే పరిస్థితి లేక ఎంతోమంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన ఘటనలు కూడా చూశామన్నారు . దీంతో వెంటనే నారా లోకేష్ స్పందించి .. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారిని నిర్మించాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో..రూ. కోటి 80లక్షల వ్యయం తో రహదారిని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెంటనే రహదారిని ఏర్పాటు చేసే పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో విద్యార్థులు, గ్రామ ప్రజలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమం కోసం పుట్టిన పార్టీ వైయస్ఆర్సీపీ :- అంబటి మురళీకృష్ణ



**పెదకాకాని, మార్చి 12. లక్ష్యం న్యూస్ :**వైయఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పెదకాకాని లోని మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం జెండా ఆవిష్కరణ చేసి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రజల కష్టాల నుండి పుట్టిన పార్టీ వైయస్సార్సీపీ అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ఆత్మవిశ్వాసంతో మన నాయకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శనగ రైతులకు కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

## : తిరుపతి రావు, వై.వి. సుబ్బారావు

**గుంటూరు సిటీ -మార్చ్ :12(లక్ష్యం న్యూస్ )**
గుంటూరు జిల్లాలో ఈ సంవత్సరం శనగ పంట విస్తృతంగా సాగు చేయబడినప్పటికీ గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాసరావు సంయుక్తంగా గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కలిసి వినతి పత్రాన్ని అందించారు. అధికారిక గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 18,002 హెక్టార్లలో (44,484 ఎకరాలు) శనగ పంట సాగు చేయబడింది. ఈ పంటను జిల్లాలోని 20,615 మంది రైతులు సాగు చేశారు. ఎకరానికి సగటున 1012 క్వింటాళ్ల దిగుబడి రావడంతో జిల్లాలో సుమారు 53,000 టన్నులు (5,30,000 క్వింటాళ్లు) శనగ ఉత్పత్తి అయ్యిందనీ వై.వి.సుబ్బారావు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం శనగ పంటకు ₹5875 రూపాయలు ప్రతి క్వింటాల్ కనీస మద్దతు ధర (మీస్రా) ప్రకటించినప్పటికీ ప్రస్తుతం మార్కెట్లో రైతులకు ₹4500-₹4800 మాత్రమే ధర లభిస్తోందనీ అన్నారు. దీంతో ప్రతి క్వింటాల్కు రైతులు ₹900-₹1100 వరకు




నష్టపోతున్నారన్నారు.
ఈ లెక్కల ప్రకారం గుంటూరు జిల్లాలోని శనగ రైతులకు మొత్తం ₹50 కోట్లకు పైగా (సుమారు ₹55 కోట్లు) నష్టం జరుగుతున్న పరిస్థితి ఏర్పడిందని వై.వి.సుబ్బారావు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మీస్రా ప్రకటించినప్పటికీ జిల్లాలో సరైన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల రైతులు తమ పంటను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని బిజెపి జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు అన్నారు.ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ తక్షణమే స్పందించి జిల్లాలో శనగ పంటకు యం.యస్.పి ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని తిరుపతి రావు, వై.వి. సుబ్బారావు, టి . శ్రీనివాసరావు సంయుక్తంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, బిజెపి పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్ర శేఖర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చరకా కుమార్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మంచికిలపూడి గంగాధర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు టీ. రామారావు, బిజెపి జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాంద్రు భాను కిశోర్, కార్య దర్శి జూటూరి మురళి కృష్ణ, బొమ్ము శంకర్ రెడ్డి, తోట సాంబశివ రావు గారు, తోట కూర కోటేశ్వర రావు , ఆళ్ల దాసు, బిళ్ళల సుధాకర్ మరియు కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు జాయింట్ కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా అవసరమైతే తన సొంత నిధులు కూడా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్యం ఎలా అందుతోంది, డాక్టర్లు ఎలా చూసుకుంటున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశమై ఆసుపత్రిలో ఉన్న సదుపాయాలు, అవసరాలపై చర్చించారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు కాకుండా అత్యవసర పరిస్థితుల్లో అవసరమైతే తన జీతం నుంచి కూడా ఖర్చు చేస్తానని, ప్రజలకు వైద్యసేవల్లో ఎలాంటి లోటు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లోని ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ పర్యటనల ద్వారా ప్రజలు, నాయకుల మధ్య సంబంధాలు మెరుగుపడటమే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల పనితీరు కూడా మెరుగుపడుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని


అందుతున్న వైద్యసదుపాయాలు గురించి ఆరా తీస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

కోరారు. కాన్పుల సమయంలో మహిళలు డాక్టర్లతో సహకరించాలని, అవసరం లేకుండా ఆపరేషన్ల కోసం ఒత్తిడి చేయవద్దని సూచించారు. ఆసుపత్రిలో విశ్రాంతి గది, సైకిల్ స్టాండ్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా ఆసుపత్రిలో అవసరమైన ఏర్పాట్లు చేయిస్తానని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో 100 పడకల ఆసుపత్రి నిర్మించే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందని, అది త్వరలోనే అమలు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మాచర్ల వాసు, సూపరింటెండెంట్ డాక్టర్ కె.పి. చారి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో...

## ఏపీ జెన్కో చారిత్రాత్మక రికార్డు

(మొదటిపేజీ తరువాయి )
గృహ, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరానే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. జెన్కో సాధించిన రికార్డు ఉత్పత్తిలో పాలుపంచుకున్నసిబ్బంది అందరికీ మంత్రి గొట్టిపాటి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

**వేసవి విద్యుత్ అవసరాల కోసం ముందస్తు చర్యలు....**

రాబోయే వేసవిలో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశముందని మంత్రి గొట్టిపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సంస్థలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గృహ, పారిశ్రామిక, వ్యాపార వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ అందించే లక్ష్యంతో దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్‌ను కూడా విజయవంతంగా తీర్చడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సానుకూల సంకేతమని మంత్రి తెలిపారు. ముఖ్యంగా రాబోయే వేసవి నెలల్లో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. విద్యుత్ అంతరాయాలకు అవకాశం లేకుండా చూడాలన్నారు.

**మౌలిక వసతుల బలోపేతంతో భారం తగ్గింపు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీ జెన్కో ను సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రైవేట్ సంస్థల నుంచి అధిక ధరలకు అత్యధికంగా విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజల పై రూ. 32 వేల కోట్ల భారాన్ని మోపారని విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏకంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి సామాన్య ప్రజలపై భారం వేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వినియోగదారులపై భారం తగ్గించేందుకు అనేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగానే దేశంలో ఎక్కడాలేని విధంగా 13 పైసల ట్రూ డౌన్ ను ఇప్పటికే అమలు చేసి కొత్త చరిత్ర సృష్టించిందని తెలిపారు. అదే విధంగా విద్యుత్ వ్యవస్థలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో వేల కోట్ల రూపాయిలతో వందలాది సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామన్నారు. కొత్త విద్యుత్ లైన్లను కూడా వేస్తున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, జెన్కో ఎండీ పి. పుల్లారెడ్డి, ఏపీ జెన్కో, ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ లేఔట్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన హౌసింగ్ కార్పొరేషన్ జీఎం


గృహాలను పరిశీలిస్తున్న హౌసింగ్ కార్పొరేషన్ జీఎం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఫైనాన్స్ విభాగం జీఎం శ్రీమతి లీలా రాణి మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ లేఔట్లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హౌసింగ్ పథకాల అమలు, నిర్మాణాల పురోగతి మరియు నాణ్యతను పరిశీలించారు. పలు లేఔట్లను పరిశీలించిన ఆమె గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యతను కచ్చితంగా పాటిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బాలోజీ నాయక్, అసిస్టెంట్ ఇంజినీర్ ఎస్. మరియా దాసు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు కిన్నెర తేజ, టి.అలీ తదితరులు పాల్గొన్నారు.

# 700 మంది విద్యార్థులకు విద్యాపరికరాలు అందజేత

## పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు రోటరీ క్లబ్ సహాయం



విద్యాపరికరాలు అందుకున్న విద్యార్థులతో రోటరీ సభ్యులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాలకు చెందిన జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూల్స్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలు, పట్టణంలోని పెద్ద కాన్వెంట్ పాఠశాలల్లో పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న 700 మందికి పైగా విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. సుమారు రూ.50 వేల విలువైన ఈ పరీక్షా సామాగ్రిని వారు చదువుతున్న పాఠశాలలలోనే అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు, రోటరీ డిస్ట్రిక్ట్ 3150 డిసీజెస్ అండ్ ప్రివెన్షన్ చైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య పరీక్షల సమయంలో ఆరోగ్య పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు తుమ్మల సత్యప్రసాద్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ పఠాన్ నాగూర్ వలిలు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు మొదటిసారిగా హాజరవుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశలకు అనుగుణంగా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. భావితరానికి అవసరమైన నైపుణ్యాలను అలవర్చుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఎం.బీ.ఎస్. కోటేశ్వరరావు, కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, ఖజాంచీ యనమదల వెంకటరామయ్య మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజర్ దివాకర్, రవికుమార్, రోటరీ క్లబ్ సభ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయిని స్వరూప, ఇక్కుర్తి శంకర్, తీర్లిక శ్రీనివాసరావు, కోనేరు శంకర్, బిచ్చాలు నాయక్, పందిరి నరసింహారావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ


విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి అందిస్తున్న దాతలు

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో యజమాని షరాబు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాబోతున్న 229 మంది విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది బూసా రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా షరాబు అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీలు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇప్పటి నుంచే లక్ష్యాలను నిర్ధేశించుకుని చదువులో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ‌ఎం ఉషారాణి, సీనియర్ ఉపాధ్యాయులు పోలా మల్లికార్జున, కృష్ణబాబు, శ్రీహరి, కొండలు, కటకం నరేష్, ఫారుక్, లక్ష్మణ్, నరసింహ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దృష్టికి సూర్యలంక బీచ్ అభివృద్ధి – కలెక్టర్





- అభివృద్ధికి సీఎం హామీ
- నివేదికలు అందించిన కలెక్టర్
- కలెక్టర్ కు సీఎం ప్రత్యేక ప్రశంస
- గోవా తరహాలో సూర్యలంక బీచ్

**బాపట్ల బ్యూరో మార్చ్ 12 లక్ష్యం న్యూస్:**
సూర్యలంక బీచ్ ను గోవా తరహాలో అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వివరణ, ప్రణాళిక సమర్పణతో సంతృప్తి చెందిన సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్ ప్రశంసించి సూర్యలంక బీచ్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే



సూర్యలంక బీచ్ ను గోవా బీచ్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల సదస్సు రెండవ రోజైన గురువారం బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధిపై చర్చ సాగింది. బీచ్ అభివృద్ధిపై రూపొందించిన ప్రణాళిక నివేదికను సీఎంకు అందించారు. స్పందించిన ముఖ్యమంత్రి బాపట్ల ను మరో గోవా బీచ్ చేస్తావా...? ఆ నమ్మకం ఆత్మవిశ్వాసం ఉందా..? అంటూ కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివేదికను పీపీటీ ద్వారా వివరించిన కలెక్టర్ ను సీఎం ప్రత్యేకంగా ప్రసంశించారు.
బీచ్ షాక్స్ ఏర్పాటుపై పాలసీ తుది నిర్ణయం, ఆమోదం లభిస్తే వేగంగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సీఎంకు వివరించారు. మూడు రోజులపాటు అధికారుల బృందం గోవాలో పర్యటించి అధ్యయనం చేశామన్నారు. దీనిపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించామన్నారు. మీ విజన్ మేరకు ప్రణాళిక




రూపొందించామని, తద్వారా బాపట్ల బీచ్ పర్యాటకంగా అభివృద్ధి చేసితీరుతామని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం రాకముందే ఈ నూతన విధానాన్ని అమల్లోకి తెస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. నూతన విధానం అమల్లోకి వస్తే, బీచ్ ప్రాచుర్యంలోకి వస్తుంది, పర్యాటకంగానూ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, అక్టోబర్ ముందే ఫలితాలు చూడవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆయన వివరించారు. పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి రూపొందించిన ప్రణాళికను వివరించి, చిన్న చిన్న సాంకేతిక సమస్యలను విస్తరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించారు. స్పందించిన ముఖ్యమంత్రి అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# మిడ్ డే మీల్స్ ను పరిశీలించిన.... లంక లితీష్....



**మైలవరం/ మార్చి :12 లక్ష్యం ప్రతినిధి (జే ప్రకాష్ )**
ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, మైలవరం లోని తారకరామా నగర్ లోని స్కూల్ నందు గురువారం మిడ్ డే మీల్స్ ను పరిశీలించిన తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ స్కూల్ నందు మధ్యాహ్న భోజనం పై వచ్చిన సమస్యను ఎమ్మెల్యే చొరవ తో పరిష్కరించగా ఈ రోజు లంక లితీష్ గారు మధ్యాహ్న భోజనంను పరిశీలించారు.మెనూ ప్రకారంగానే ఈరోజు భోజనం పెట్టడం జరిగిందని పిల్లలందరూతో కలిసి భోజనం చెయ్యగా, పిల్లలందరూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు మా సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు....

# హామీలు విస్మరించిన కూటమి ప్రభుత్వం - వెంకటేష్





**చీరాల మార్చి 12 లక్ష్యం న్యూస్:**
ఎన్నికల వాగ్దానాలను విస్మరించి ప్రజల వ్యతిరేకతను కూటమి ప్రభుత్వం మూటకట్టుకుంటుందని చీరాల వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు పేర్కొన్నారు. గురువారం పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకటేష్ బాబు మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. ఇప్పటికైనా హామీలు నెరవేర్చాలని ముఖ్యంగా చేనేతలకు ఇస్తామన్న 15 వేల రూపాయలు ఇంకా తదితర పథకాలను అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మీద ప్రజలలో వ్యతిరేకత ఉందని రానున్న ఎన్నికల్లో చీరాల నుండి వైసీపీ జెండాను విజయ బాటలో నిలిపి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేయటమే ధ్యేయంగా నాతో పాటు ఇక్కడ ఉన్న వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అంతా కృషి చేస్తామని శపథం చేశారు. కార్యక్రమంలో చీరాల ప్రాంత నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆగమయిన వ్యవసాయంజగదీష్ రెడ్డి

నల్గొండ లక్ష్యం న్యూస్

దేవరకొండ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సమక్షంలో,కాంగ్రెస్ మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య తో పాటు 400 కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది.. కేవలం పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తోంది. అది కుడా కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా పని చేస్తున్నది. జిల్లాలో ఇద్దరు మంత్రుల ఉన్న శుద్ధ దండగ. సాగర్ కింద, ఎస్ఎల్బీసీ కింద నీళ్లు ఇవ్వలేని చావ లేని ,సత్తా లేని మంత్రులు వీల్లు.. డిండి పాలమూరు రంగరెడ్డి ఎత్తిపోతల పథకంలో కూడా నల్గొండ కి నీళ్లు రాకుండా పెద్ద కుట్ర జరుగుతోంది.. అయినా ఈ ఇద్దరు మంత్రులు చేతకాని వారిలాగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు..వీల్ల భరతం పడతామ్.. విళ్ల చేతకాని తనాన్ని నిలదీస్తాం. జిల్లాలో మంత్రులు హెలికాప్టర్లలో తిరగడం తప్ప అభివృధి చేసింది ఎం లేదని అన్నారు.రైతు బంధును మూడు సార్లు ఎగ్గొట్టిన మోసగాడు ఈ సీఎం రేవంత్. నీళ్లు ఇవ్వకుండా, యూరియా లేక కరంట్ ఇవ్వకుండా పంటలను ఎండబెడుతున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. రాహుల్ గాంధీకి, కేరళ ఎన్నికలకు మాత్రం వందల కోట్లు తెలంగాణ సొమ్మును తరలిస్తున్నారు..కాంగ్రెస్ అధిష్టానం కి తెలంగాణా ఏటీఎంలా మారింది. .కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు రైతులకు ఓ స్వర్ణయుగం..ఏ విషయం లో కూడా అన్నదాతలు ఇబ్బందులు పడలేదు.. కాంగ్రెస్ వచ్చింది వ్యవసాయం అస్తవ్యస్తంగా మారింది..ఆగం అయిందని అన్నారు.

## పాఠశాలలు, ఆస్పత్రులకు అంతరాయం లేకుండా ఎల్పీజీ సరఫరా

**– ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా నిఘా**
**– సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి లక్ష్యం న్యూస్**

గురువారం నాడు ఆరవ జిల్లా కలెక్టర్ల సమావేశం కొనసాగింది. ఇరాన్ యుద్ధ ప్రభావం నేపథ్యంలో కలెక్టర్ల సమావేశంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఎల్పీజీ నిల్వల స్టేటస్ అధికారులు వివరించారు. ప్రస్తుతానికి ఎలాంటి ఇబ్బంది లేదని పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వివరించారు. ఎల్పీజీ సహా వివిధ ఉద్యాన ఉత్పత్తుల మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి మంత్రులతో కమిటీని నిర్ణయించారు. మంత్రుల కమిటీలో నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ సభ్యులుగా వుంటారు. ఆర్టీజీఎస్ నుంచి ఆయా శాఖల అధికారుల నిరంతరం మానిటర్ చేస్తూ ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పాఠశాలలు, ఆస్పత్రులకు అంతరాయం లేకుండా ఎల్పీజీ సరఫరా జరగాలి. ప్రస్తుతం ఎక్కడా కొరత లేదు. కేంద్రంతో మాట్లాడి ఇబ్బందులు రాకుండా చూడాలి. యుద్ధ ప్రభావంతో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణం చక్కదిద్దేదేలా చర్యలు తీసుకోవాలి. గుడ్లు, అరటి లాంటి ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ మార్కెట్లను జిల్లా కలెక్టర్లు చూడాలి. ఎలాంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కోనేలా అప్రమత్తంగా ఉండాలి. ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా నిఘా పెట్టాలని అన్నారు.ఎల్పీజీ కనెక్షన్లు, నిల్వలపై వివరాలివి:రాష్ట్రంలో 1.61 కోట్ల డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు, 10 లక్షల కమర్షియల్ కనెక్షన్లు.హెచ్ పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ సహా వివిధ కంపెనీల నుంచి గ్యాస్ సరఫరా.రోజూ 4 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ డిమాండ్వివిధ గ్యాస్ కంపెనీల వద్ద ప్రస్తుతం 21505 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు.

# సూర్యాపేట లో ఫార్మా కంపెనీలో ప్రమాదం

**సూర్యాపేట లక్ష్యం న్యూస్**

సూర్యాపేట లో ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగింది. కోహన్స్ కంపెనీ లో ఎఎన్ఎఫ్టీ యూనిట్ లో డ్రైయర్ పేలి గ్యాస్ లీకయింది. ఘటనలో ఐదుగురు కార్మికులు అస్వస్థత కు గురయ్యారు. వారిని ఆస్పత్రికి తరలించారు. కోహన్స్ కంపెనీ ముందు స్థానికులు ఆందోళన కు దిగారు. కంపెనీని తరలించాలని డిమాండ్ చేసారు.

## మళ్లీ స్టాలినే...

# విజయ్ ప్రభావం నామమాత్రమే అంటున్న సర్వేలు

**చెన్నై, మార్చి 12, లక్ష్యం న్యూస్**

2024 సార్వత్రిక ఎన్నికలలో కూటమి సాధించిన విజయం ఒక చరిత్ర. దాదాపుగా 58 శాతం ఓటింగ్ తో తిరుగులేని మెజారిటీ తో ఈ ఎన్నికల్లో గెలిచింది. జనసేన పార్టీ అయితే నూటికి నూరు శాతం పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచి హిస్టరీ క్రియేట్ చేసింది. 164 స్థానాలతో సీఎం గా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. అయితే వీళ్లకు ఈ రేంజ్ విజయం లభిస్తుందని ఎగ్జిట్ పోల్స్ పూర్తి అయిన రోజులకు కేకే అనే పొలిటికల్ అనలిస్ట్ చెప్పడం అప్పట్లో హాట్ టాపిక్ అయ్యింది. మొదట్లో ఎవ్వరూ ఈ సర్వే ని నమ్మలేదు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు ఆయన చెప్పినది తూచా తప్పకుండ జరగడంతో ఒక్కసారిగా అందరూ షాక్ కి గురయ్యారు. 'కేకే సర్వేస్' పేరు నేషనల్ లెవెల్ లో మారుమోగిపోయింది.అయితే ఈయన త్వరలోనే తమిళనాడు లో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తన టీం తో సర్వే ని నిర్వహించగా, ఆ ఫలితాలను నేడు తెలిపాడు. ఆయన చెప్తున్న లెక్కల ప్రకారం చూస్తే , ప్రస్తుతం అధికారం లో ఉన్న డీఎంకే మరోసారి 41.5 శాతం ఓటింగ్ తో అధికారం లోకి రాబోతుందని తెలుస్తోంది. అదే విధంగా అన్నా డీఎంకే పార్టీ కి 36.2 శాతం ఓటింగ్ వస్తుందని చెప్పుకొచ్చాడు. ఇక తమిళనాడు లో సూపర్ స్టార్ గా ఒక వెలుగు వెలుగుతున్న సమయంలోనే సినిమాలకు గుడ్ బై చెప్పి రాజకీయాల్లోకి టీవీకే పార్టీ ద్వారా ఎంట్రీ ఇచ్చిన విజయ్ కి 13.6 శాతం ఓటింగ్ వచ్చే అవకాశం ఉందని , అదే విధంగా పార్టీ కి 7.9 ఓటింగ్ వస్తుందని చెప్పుకొచ్చాడు . ఈ సర్వే ని బూత్ స్థాయి అంచనాలతో శాస్త్రీయ పరిశోధన పద్ధతులతో చేపట్టినట్టు కేకే చెప్పుకొచ్చాడు.అయితే విజయ్ పార్టీ కి మొదటి ఎన్నికల్లోనే డబుల్ డిజిట్ ఓటింగ్ శాతం నమోదు అవ్వడబోతుండడం అనేది చిన్న విషయం కాదు. మెగాస్టార్ చిరంజీవి తర్వాత రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఏ సూపర్ స్టార్ పార్టీ కి కూడా డబుల్ డిజిట్ ఓటింగ్ రాలేదు. అలాంటిది విజయ్ కి ఆ రేంజ్ ఓటింగ్ ఉండడం అనేది ఆ పార్టీ కి శుభ పరిణామమే. అయితే రీసెంట్ గా విజయ్ చుట్టూ జరిగిన కొన్ని సంఘటనలు ఆయన ఓటింగ్ పై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని కేకే చెప్పుకొచ్చాడు. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతుంది అనేది.

# ఇంటర్నెట్ పై ట్యాక్స్...

హైదరాబాద్, మార్చి 12, లక్ష్యం న్యూస్

స్మార్ట్‌ఫోన్ యూజర్లు, ఇంటర్నెట్ ప్రియులకు కేంద్ర ప్రభుత్వం పెద్ద షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇంటర్నెట్ డేటా వాడకంపై కొత్తగా ట్యాక్స్ వేసే ఆలోచనలో కేంద్ర సర్కార్ ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. జనవరి నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన టెలికాం రివ్యూ మీటింగ్‌లో ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ప్రజల్లో స్క్రీన్ అడిక్షన్‌ను తగ్గించాడానికి ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.ఒక అంచనా ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో 229 బిలియన్ జీబీల డేటాను జనాలు వాడేశారు. ఈ లెక్కన ప్రతి జీబీ వాడకంపై ఒక్క రూపాయి చొప్పున ట్యాక్స్ వేసినా.. ఏటా ప్రభుత్వ ఖజానాకు దాదాపు 22 వేల 900 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ప్రస్తుతం టెలికాం సేవలపై 18 శాతం ఊూ కడుతున్నాం. ఈ కొత్త ట్యాక్స్ వస్తే అది సామాన్యుల జేబులకు అదనపు భారం కానుంది. ఒక నిర్దిష్ట డేటా లిమిట్ దాటిన తర్వాతే ఈ ట్యాక్స్ పడుతుందనే ప్రచారం జరుగుతున్నా..అలాంటి స్లాబ్ సిస్టమ్‌పై ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. అసలు ఈ ట్యాక్స్ అమలు ఎంతవరకు సాధ్యం అన్నదానిపై సాధ్యాసాధ్యాలను స్టడీ చేయాలని టెలికాం డిపార్ట్‌మెంట్‌ను కేంద్రం ఆదేశించింది. ఈ ట్యాక్స్ వసూలు విధానంపై సెప్టెంబర్ 2026 నాటికి టెలికాం శాఖ..ప్రభుత్వానికి పూర్తి స్థాయి రిపోర్ట్ ఇవ్వనుంది.

# ఇద్దరు నకిలీ విలేకరుల అరెస్టు

**హనుమాన్ జంక్షన్ లక్ష్యం న్యూస్**

రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తిని బెదిరించి దౌర్జన్యంగా రూ.75వేలు వసూలు చేసిన ముగ్గురు నకిలీ విలేకరులపై బుధవారం జంక్షన్ స్టేషన్లో కేసు నమోదైంది. నిందితుల్లో ఇరు వురిని అరెస్టు చేసి నూజివీడు కోర్టుకు తరలించారు. ఎస్ఐ వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కొయ్యూరు గ్రామానికి చెందిన శ్యామ్ రేషన్ బియ్యం సేక రించి చేపల మేతకు విక్రయిస్తుంటాడు. ఆ విధంగా సేకరించిన బియ్యం నిల్వను అడ్డం పెట్టుకొని ఈ నెల 6న జంక్షన్కు చెందిన సుధీర్, రవి,సురేష్ లు... శ్యామ్ ను బెదిరించి రూ.75 వేలు ఫోన్ పై చేయించుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ నిందితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. సుధీర్ పరారీలో ఉండగా, రవి, సురేష్ లను అరెస్టు చేసి నూజి వీడు కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు తెలిపారు.

## మార్చి 13న మహతిలో

# టిటిడి ఉద్యోగుల క్రీడోత్సవాల ముగింపు సమావేశం

తిరుపతి, 2026 మార్చి 12 లక్ష్యం న్యూస్

టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం మార్చి 13వ తేదీ శుక్రవారం సాయంత్రం 4. 30 గంటలకు తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించనున్నారు. 2026, టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలలో భాగంగా ఫిబ్రవరి 9నుండి 26వ తేదీ వరకు పలు క్రీడా పోటీలు నిర్వహించిన విషయం విధితమే.ఈ సందర్భంగా క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నారు. అనంతరం టిటిడి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు.

# ఇకపై ప్రభుత్వ శాఖలకు ఈవీ వాహనాలే సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ లక్ష్యం న్యూస్**

ప్రభుత్వ శాఖలు ఇకనుంచి తప్పనిసరిగా ఎలక్ట్రిక్ వాహనాలను (ఇఎ) మాత్రమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాలుష్య రహిత రవాణా వ్యవస్థ లక్ష్యంగా పని చేయాలని చెప్పారు.కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని ప్రభుత్వ శాఖలు అద్దెకు తీసుకునే వాహనాలు సైతం ఈవీలే ఉండాలని తెలిపారు. రవాణా శాఖలోని మాన్యువల్ విధానాలకు స్వస్తి చెప్పాలని, మొత్తం ఆన్లైన్లోనే కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి రవాణా శాఖ అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆర్టీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని, వెంటనే సొంత భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచాలని, ప్రజల్లో చైతన్యం తేవడానికి షార్ట్ ఫిల్మ్లు ప్రదర్శించాలని సూచించారు. శంషాబాద్ సమీపంలో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రారంభమయ్యే ప్రాంతంలో అధునాతన బస్ టెర్మినల్కు స్థలం కేటాయిస్తామని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# స్పీకర్ నిర్ణయం పై గుర్రు.. గుర్రు...

హైదరాబాద్, మార్చి 12 **లక్ష్యం న్యూస్**

తెలంగాణ రాజకీయాల్లో నైతిక విలువలు ఇప్పుడు ఒక 'జోక్'గా మారిపోయాయి. ప్రజాస్వామ్యంలో ఓటరు తీర్పును గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ ప్రలోభాలకో , వ్యక్తిగత ప్రయోజనాలకో తలొగ్గి పార్టీలు మారడం పరిపాటిగా మారింది. అయితే, ఈ ఫిరాయింపుల కంటే దారుణమైన విషయం ఏమిటంటే.. తాము పార్టీ మారలేదని, ఇంకా పాత పార్టీలోనే ఉన్నామని ఆయా నాయకులు బుకాయించడం. ప్రజల కళ్లకు స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవాలను కప్పిపుచ్చుతూ ఆడుతున్న ఈ దేవతా వస్త్రాల నాటకం రాజకీయ పతనానికి పరాకాష్టగా నిలుస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పదిమంది ఎమ్మెల్యేలు కండువా మార్చి కాంగ్రెస్‌లో చేరిన విషయం రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలుసు. వారు కాంగ్రెస్ వేదికలపై కనిపించారు, ప్రభుత్వ నిర్ణయాల్లో భాగస్వాములయ్యారు. రాజకీయంగా ఆ పార్టీ విజయం కోసం పని చేశారు. కానీ, సాంకేతిక అంశాలను సాకుగా చూపిస్తూ వారెవరూ పార్టీ మారలేదని స్పీకర్ కార్యాలయం ప్రకటించడం సామాన్య ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి గెలిచి, కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్ వంటి వారు కూడా పార్టీ మారలేదని చెప్పడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిహసించడమేనన్న అభిప్రాయం సహజంగానే వస్తోంది. చట్టంలోని లొసుగులను వాడుకుని అనర్హత వేటు నుంచి తప్పించుకోవచ్చు కానీ, ప్రజా కోర్టులో ఎలా సమర్థించుకుంటారన్న ప్రశ్న వస్తోంది. ఈ ఫిరాయింపుల పర్వంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వ్యవహారం మరో ఆసక్తికర మలుపు. కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, స్థానిక నాయకత్వం నుంచి ఎదురైన తీవ్ర వ్యతిరేకత, పార్టీలో ఇమడలేక పోవడం వంటి కారణాలతో ఆయన మళ్లీ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక్క ఎమ్మెల్యే సమస్య మాత్రమే కాదు, ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ , ఓటర్ల మనోభావాలను అధికార పార్టీ ఎంతలా విస్మరిస్తుందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. అనుకోవచ్చు.

జగిత్యాలలోనూ సమస్య తీవ్రంగా ఉంది. ఫిరాయింపులు ఉన్న అన్ని చోట్లా ఇదే సమస్య. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ అనర్హత వేటు చట్టం ఉద్దేశం ఫిరాయింపులను అరికట్టడం. కానీ, నేటి రాజకీయాల్లో ఆ చట్టమే ఫిరాయింపుదారులకు రక్షణ కవచంగా మారుతోంది. మేము పార్టీ మారలేదు, కేవలం ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాం అనే సాకులు నైతికంగా పతనమైన నాయకత్వానికి నిదర్శనం. ధైర్యంగా పార్టీ మారినట్లు చెప్పుకోలేని స్థితిలో ఉన్న ఈ ప్రజాప్రతినిధులు, రేపు ఎలా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతారనేది పెద్ద ప్రశ్న. తమ ఓటును వస్తువుగా మార్చి, అంగడిలో సరుకులా పార్టీలను మారుతున్న నేతలను ప్రజలు ఎల్లకాలం సహిస్తారని అనుకోవడం భ్రమ. చట్టం ముందు గెలిచినా, ప్రజల మనసుల్లో వీరు 'అనర్హులు'గానే ముద్ర పడిపోతున్నారు. గతంలో ఫిరాయింపులను ప్రోత్సహించిన పార్టీలు కాలక్రమేణా భారీ మూల్యాన్ని చెల్లించుకున్న చరిత్ర మన కళ్లముందే ఉంది. ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న ఈ విలువల లేని రాజకీయం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉంది.

# శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి మార్చి 14న అంకురార్పణ

## మార్చి 15న పుష్పయాగ మహోత్సవం

తిరుపతి, 2026 మార్చి 12 **లక్ష్యం న్యూస్**

శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగానికి మార్చి 14వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు.మార్చి 15న పుష్పయాగం సందర్భంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహంచ నున్నారు. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు సమన్వయంతో పకడ్బందీగా

## పూర్తి చేసి విజయవంతం చెయ్యాలి

**మచిలీపట్నం మార్చి 12 లక్ష్యం న్యూస్**

సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ జిల్లా అధికారులను ఆదేశించారు.ఈనెల 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం మాదాల వారిగూడెం లో మూడో విడత పిఎం కిసాన్.... అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం నిధులను విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో గురువారం సంయుక్త కలెక్టర్ సూక్ష్మ నీటి సేద్యం పథకం రాష్ట్ర అదనపు సంచాలకులు ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉద్యాన శాఖ అదనపు సంచాలకులు సిబి హరినాథ్ రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం జెసిబి తో భూమి చదును చేసే కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలన్నారు.

ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడే రైతుల జాబితాను నిర్ధారించాలన్నారు

ప్రజా వేదిక ముఖ్యమంత్రి కార్యాలయ బృందంతో సమన్వయం చేసుకొని సిద్ధం చేయాలన్నారు.

పార్కింగ్ వద్ద గాని, ప్రధాన వేదిక ప్రజా వేదిక వద్ద గాని, పార్కింగ్ వద్ద గాని, ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రహదారి ఎగుడు దిగుడు లేకుండా భూమిని చదును చేయించే పనులు పూర్తి చేయాలన్నారు. అప్రోచ్ రహదారులు, అవసరమైన చోట్ల రాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ముళ్లపొదలు వంటివి తొలగించాలన్నారుకార్యక్రమానికి వచ్చిన ప్రజలకు, రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మంచినీరు, మజ్జిగ, అల్పాహారము అందజేయడంతోపాటు సంచార మరుగుదొడ్లు అన్ని సజావుగా ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రజలకు అందజేసే ఆహార పదార్థాలను ఒకసారి తనిఖీ చేయాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న హెలిపాడు వద్ద, రైతులతో ముఖాముఖి ప్రదేశం వద్ద, ప్రజా వేదిక ప్రదేశంలో ప్రదర్శనశాలలు గ్రీన్ రూము వద్ద అంతర్జాల సౌకర్యం ప్రజావుగా ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో గ్రీన్ రూమ్ వద్ద, వేదిక వద్ద తదితర అవసరమైన చోట్ల బ్యారికెటింగ్ చేయాలన్నారు.రాత్రి సమయంలో కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా కాంతికి ఎలాంటి లోటు లేకుండా విద్యుత్ దీపాలు బాగా వెలగేటట్టు చూడాలన్నారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోటు



లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్నారు.ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ప్రజావేదిక వద్ద చెత్తాచెదారాలు గాని, పారి సజావుగా నిర్వహించాలనిముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అగ్నిమాపక యంత్రాలు, వాహనము అందుబాటులో ఉంచాలన్నారు చెట్ల మధ్యలో కార్యక్రమం జరుగుతున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాములు పట్టే వారిని సిద్ధంగా ఉంచాలని, తేనేతుంటే తొలగించాలని తొలగించాలని చుట్టాలను తేనె తుట్టెలను తొలగించాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాకముందే మూడు గంటలకల్లా రైతులందరూ ప్రజావేదికకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం, ఆక్వా కల్చర్, పశుసంవర్ధకం, ఉద్యాన శాఖల ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలన్నారు కార్యక్రమానికి వచ్చే రైతులు ప్రజల నుండి ఏమైనా అర్జీలు ఉంటే తీసుకోవడానికి ఒక మీకోసం కౌంటర్ ను విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు అనంతరం సంయుక్త కలెక్టర్ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు భద్రతాధికారులు కృష్ణారావు, శాంతి కుమాకుమార్ తో కలసి వేదిక ఏర్పాటు పనులు ప్రజావేదిక ఏర్పాటు పనులు రైతుల ముఖాముఖి ప్రదేశాలను పరిశీలించారు ఈ పర్యటనలో సంయుక్త కలెక్టర్ జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ లు వివి నాయుడు సత్యనారాయణ రాష్ట్ర ఉద్యాన శాఖ సంయుక్త జేడి పుల్లారెడ్డి విజిలెన్స్ అధికారి పోతురాజు జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డిపిఓ డాక్టర్ జె.అరుణ, డీఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్ డ్వామా పిడి శివ ప్రసాద్, ఉద్యాన అధికారి జే జ్యోతి డిఎస్ఓ మోహన్ బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మత్స్యశాఖ జేడీలు లాల్ మోహమ్మద్, అయ్యా నాగరాజా, ఆర్ అండ్ బి ఈ లోకేష్ ఎన్టీఆర్ వైద్య సేవల ట్రస్ట్ డిసి డాక్టర్ సతీష్, డిప్యూటీ సీఈవో కన్నమ నాయుడు డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్ సోమశేఖర్ పంచాయతీరాజ్ పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, మెప్మా పీడీ సాయిబాబు, మార్కెటింగ్ ఎడి నిత్యానందం, డి సి ఓ చంద్రశేఖర్,ఎన్ఐసి అధికారి ఫణి కుమారు డి.ఎస్.పి శ్రీనివాసరావు తహసిల్దారు గన్నవరం తహసిల్దారు శివయ్య తదితర అధికారులు పాల్గొన్న

# పదోవతరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు ,పెన్నులు , స్కేలు ,పెన్సిల్ ఎరేజర్, కిట్టులు పంపిణీ

**జిల్లా:-వినుకొండ నియోజకవర్గం :- ( లక్ష్యం ప్రతినిధి )**

బొల్లాపల్లి మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోవతరగతి విద్యార్థులు 131 లకి ఫ్యాడ్లు ,పెన్నులు , స్కేలు ,పెన్సిల్ ఎరేజర్, కిట్టుని మాజీ విద్యా కమిటీ చైర్మన్ అడకా లింగరాజు పంపిణీ చేశారు, లింగరాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా పోటీపడి చదివి ఎగ్జామ్స్ బాగా రాసి , ఉన్నత స్థాయికి వెళ్ళాలి , మంచి మంచి జాబులు చేయాలి అన్నారు , మిమ్మల్ని కష్టపడి చదివించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అన్నారు , మీరు బాగా చదివి ఉద్యోగాలు తెచ్చుకుంటే మీకు చదువు చెప్పిన గురువులకి కూడా మంచిద పేరు వస్తుంది అని అన్నారు , సోషల్ టీచర్ చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ప్రతి సబ్జెక్టులో 100 మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ఎంతమంది అయితే తెచ్చుకుంటారో అంతమందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున ఇస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైల చిన్న వీరయ్య, బేతపూడి వెంకటేశ్వర్లు, పొనుగోటి వెంకటరామిరెడ్డి, ఇన్చార్జి హెచ్ఎం ఎస్ కె సైదా, జి ప్రతాప్, కూనిశెట్టి నాగేశ్వరావు, గజ్జా నరసింహారావు , ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు...



# ఏపీకి గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం

విజయవాడ, మార్చి 12, లక్ష్యం న్యూస్

కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఏపీకి రిలీఫ్ దక్కింది. జల్‌జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని పెంచడంతో లక్షలాది ఇళ్లకు ప్రయోజనం కలగనుంది. కేంద్రం జలజీవన్ మిషన్ పథకం ద్వారా రాష్ట్రంలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించి సురక్షితమైన నీటిని అందించాలని టార్గెట్ పెట్టుకుంది. ఏపీలో కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని సరిగా అమలు చేయలేదనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుంచి వాటా నిధులు సరిగా ఇవ్వకపోవడంతో జలజీవన్ మిషన్ పనుల్లో ఆలస్యంకాగా.. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ పథకం గడువు 2024కే ముగిసింది. దీంతో జలజీవన్ మిషన్ పథకాన్ని రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయలేని పరిస్థితి ఏర్పడింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ఈ పథకంపై ఫోకస్ పెట్టారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సమయంలో జలజీవన్ మిషన్ పథకం కాలపరిమితిని 2028 వరకు పెంచాలని కోరారు. తాజాగా కేంద్ర కేబినెట్ ఈ జలజీవన్ మిషన్ పథకం గడువును 2028 వరకు పొడిగించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని లక్షలాది ఇళ్లకు ప్రయోజనం కలగనుంది.2019లో కేంద్రం ఈ జలజీవన్ మిషన్ పథకాన్ని తీసుకొచ్చింది. ఆ సమయానికి రాష్ట్రవ్యాప్తంగా 95లక్షల 53వేల 169 కుటుంబాలు ఉంటే.. ఏపీలో 32.18శాతం ఇళ్లకు కుళాయి సౌకర్యం ఉంది. అయితే గత ఐదేళ్లు పథకాన్ని సరిగా అమలు చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. కేంద్రం 2019-20 నుంచి 2024-25 వరకు ఈ పథకాన్నిఅమలు చేసేందుకు మొత్తం రూ.16,855 కోట్లు కేటాయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.2,324 కోట్లు డ్రా చేసి రూ.2,316 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత.. ఈ ఏడాది ఫిబ్రవరి 6 వరకు ఏకంగా 71లక్షల 52వేల 326 ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించారని చెబుతున్నారు.. అంటే దాదాపు 75శాతం వరకు ఇళ్లకు కుళాయిలు అందుబాటులోకి వచ్చినట్లు లెక్క.తాజాగా కేంద్రం జలజీవన్ మిషన్ పథకం కాలపరిమితిని పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 24,00,843 ఇళ్లకు ప్రయోజకనం కలగనుంది. ఈ ఇళ్లకు కూడా కుళాయి సౌకర్యం కల్పించే అవకాశం వచ్చింది. ఇప్పుడు ఈ పథకానికి సంబంధించి మిగిలిన నిధులతో.. మిగిలిపోయిన ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించనున్నారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాలు మాత్రమే 100శాతం గ్రామాల్లో ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించాయి.. మిగిలిన రాష్ట్రాల్లో పనులు జరుగుతున్నాయి.. దేశవ్యాప్తంగా చూస్తే ఏపీ 29వ స్థానంలో ఉంది. ఇప్పుడు పథకం కాలపరిమితి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో.. ఈ పనుల్ని మరింత వేగవంతం చేయనున్నారు.

# పాదయాత్రకు పక్కా ప్లాన్

**విజయవాడ, మార్చి 12, లక్ష్యం న్యూస్**

పాదయాత్ర కు గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. గతంలో ఆయన 16 నెలల పాటు పాదయాత్ర చేశారు. ఈసారి మాత్రం 18 నుంచి 20 నెలల సమయం పట్టే అవకాశం ఉంది ఆయన పాదయాత్రకు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారు. అయితే ఈ పాదయాత్ర మునుపటి మాదిరిగా కొనసాగే అవకాశం లేదు. ఎందుకంటే పాదయాత్ర అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. అందుకే ఈసారి ఒక ప్లాన్ చేస్తున్నారట. ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలన్న ఆలోచనతో ఉన్నారట. నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్న సమాచారం ఉంది. పాదయాత్ర చేసే సమయానికి పునర్విభజన అనేది ఒక కొలిక్కి రానుంది. తద్వారా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించనున్నారు జగన్మోహన్ రెడ్డి. తద్వారా పాదయాత్ర బాధ్యతలను వారికి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది.2017లో పాదయాత్ర ప్రారంభించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ ప్లీనరీ నిర్వహించి పాదయాత్ర మొదలు పెడుతున్నట్లు ప్రకటన చేశారు. నవరత్నాలు ప్రకటించారు. పనిలో పనిగా వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. కానీ ఈసారి మాత్రం ఎటువంటి ప్రకటనలు ఉండవని తెలుస్తోంది. నేరుగా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించి పాదయాత్ర మొదలు పెడతారని తెలుస్తోంది. తద్వారా ముందుగానే టికెట్ల విషయంలో క్లారిటీ ఇస్తే నేతలు బాగా కష్టపడుతారు అనేది ఒక అంచనాగా తెలుస్తోంది. అభ్యర్థులను ముందుగా ప్రకటించడం ద్వారా ఒక ఊపు తేవాలని చూస్తున్నారు. పైగా పాదయాత్రకు ఎటు వంటి అడ్డంకులు ఉండకుండా చేయాలని భావిస్తు న్నారు.2023లో లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఆ వైయ స్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. లోకేష్ పాద యాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్ని సృష్టించారు. అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు పాదయాత్రలో మైకులను సైతం తీసుకుపోయారు. వాహనాలను సైతం పట్టుకుపోయారు. పోలీసుల రక్షణ లేకుండా పోయింది. చివరకు లోకేష్ పాద యాత్రను మరింత డామేజ్ చేసేందుకు సోషల్ మీడియా సైన్యం కూడా రంగంలోకి దిగింది. ఎవరు టిడిపి నేతలు తెలుసుకోలేని పరిస్థితి అప్పట్లో పాదయాత్ర లో ఉండేది. దానిని తట్టుకొని పాదయాత్రను పూర్తి చేయగలిగారు లోకేష్. ఇప్పుడు కచ్చితంగా ఆ పరిస్థితి జగన్మోహన్ రెడ్డికి సైతం ఉంటుంది. మరి ఆయన తట్టుకొని నిలబడగలరా అన్నది చూడాలి.కళ్ళముందు బలమైన అధికారపక్షం ఉంది. గతంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి విడివిడిగా ఉండేవి. తెలుగుదేశం ప్రభుత్వం సైతం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దారి పొడవునా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ ఆస్తులకు పార్టీ రంగులు వేసేసారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు గుర్తుగా వైసీపీ రంగులు వీరవిహారం చేశాయి. అయితే ఈసారి అది వర్కౌట్ కాదు. ఎందుకంటే ప్రభుత్వం ఖచ్చితంగా దృష్టి పెడు తుంది. కేంద్ర ప్రభుత్వం సైతం కలుగజేసుకుంటుంది. అటు వంటి చర్యలను మూడు పార్టీలు అడ్డుకుంటాయి కూడా. అందుకే ఈసారి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర పై అనేక రకాల సందేహాలు ఉన్నాయి. వీటికి తోడు అనేక పాత కేసులు తెరపైకి వస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ చాలా ఇబ్బందికరమే. మరి జగన్మోహన్ రెడ్డి ఎలా అధిగమిస్తారో చూడాలి.

# మెజారిటీ మంత్రులకు ఉద్వాసన.. ఈ ఐదుగురిక ఛాన్స్..

విజయవాడ, మార్చి 12, లక్ష్యం న్యూస్

రాజకీయాలు అన్నాక రకరకాల రూమర్లు వస్తుంటాయి. ముఖ్యంగా సర్వే సంస్థలు కొన్ని అంచనాలు వెల్లడిస్తుంటాయి.. అయితే అలా ఫలితాలు విడుదల చేసిన సర్వే సంస్థల విశ్వసనీయత బట్టి అవి ఆధారపడి ఉంటాయి. నమ్మాలా వద్దా అనేది ఎదుటి వ్యక్తి నమ్మకం బట్టి ఉంటుంది. అయితే తాజాగా సర్వేలు నిర్వహించే రైజ్ సంస్థ నిర్వాహకుడు ప్రవీణ్ పుల్లట రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగాదికి కానీ.. తరువాత కానీ మంత్రివర్గ విస్తరణ ఖాయమని చెబుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలోకి ఓ ఐదుగురిని తీసుకోవడం ఖాయమని చెప్పుకొస్తున్నారు. ఆయన పేరుతో సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. విపరీతంగా వైరల్ అవుతుంది.2024 జూన్ 4న ఫలితాలు వచ్చాయి. అదే నెల 12న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఓ 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. పవన్ కళ్యాణ్ కీలకమైన నాలుగు శాఖలకు మంత్రి బాధ్యతలు తీసుకోవడంతో పాటు డిప్యూటీ సీఎం హోదా కూడా తీసుకున్నారు.. అయితే ఖాళీగా ఉన్న మంత్రి పదవి ఎమ్మెల్సీ నాగబాబుతో భర్తీ చేయనున్నారు. అదే సమయంలో కొత్తగా ఓ ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. ప్రవీణ్ పుల్లట ఇదే విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ బెందాళం అశోక్, పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, వేమిరెడ్డి లను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని డాక్టర్ ప్రవీణ్ పుల్లట వెల్లడించారు.ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన బెందాళం అశోక్ ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు గెలిచారు. సౌమ్యుడుగా పేరు ఉంది. ఈసారి ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఒకవైపు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని సమాచారం. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారు శ్రీనివాస్. మంత్రివర్గంలోకి తీసుకుంటారని భావించిన చివరి నిమిషంలో రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. విస్తరణలో ఆయనకు తప్పకుండా ఛాన్స్ ఇస్తారని ప్రవీణ్ పుల్లట చెబుతున్నారు. అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు సైతం ఛాన్స్ ఉండనుంది. ఇప్పటికీ ఆయన సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. గతంలో మంత్రి పదవి చేపట్టారు. మరోవైపు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఛాన్స్ ఇస్తారని చెబుతున్నారు. ఆయన చంద్రబాబుతో పాటు లోకేష్ కు సన్నిహితుడు. పార్టీకి విలువైన సేవలు అందించారు. మరోవైపు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఛాన్స్ తప్పకుండా దక్కుతుందని చెబుతున్నారు. ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు. ఎన్నికలకు ముందు తన భార్యతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రవీణ్ పుల్లట చెప్పుకొస్తున్నారు. గతంలో ఎన్నికలకు ముందు టిడిపి కూటమికి అనుకూలమైన ఫలితాలు ఇచ్చారు ప్రవీణ్ పుల్లట. అవి నిజమని తేలాయి. అందుకే ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి ఆయన మాటలు.

# యువనేతలకు పోటీ చేసేదెక్కడ

నెల్లూరు, మార్చి 12, లక్ష్యం న్యూస్

వైసీపీ 20 నెలలుగా అధికారం కోల్పోయామనే బాధ వెంటాడుతూనే ఉంది. మళ్లీ పవర్‌లోకి వస్తామా? ఫీల్డ్‌లోకి దిగి పనిచేస్తే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో? లేదో? అనే డైలమా కంటిన్యూ అవుతోంది. ఓవైపు వైసీపీ లీడర్లు..క్యాడర్..డైలమాలో ఉంటే..కొన్ని చోట్ల టికెట్ ఫైట్ నడుస్తుంది. మరికొన్ని చోట్ల నడిపించే నాయకుడు లేక క్యాడర్ అయోమయంలో పడిపోయిందట. ఇక కొందరు ముఖ్యనేతల పరిస్థితి ఇంకా గమ్మత్తుగా ఉందట. పేరు గొప్పగా ఉన్నా చెప్పుకోవడానికి తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందని మధన పడుతున్నారట.వైసీపీకి చెందిన పలువురు యువనేతలు అయితే అధినేత నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారట. గత ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ పోటీ చేశాం. అప్పుడు అధికారం ఉంది గెలుస్తామనే ధీమా ఉండేది. ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నామ్. అసలే పరిస్థితులు బాలేవు. పైగా ప్రతిపక్షంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయింది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉన్నా జమిలి ఎలక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే త్వరగా ఏదో ఒక నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమిస్తే వెళ్లి అక్కడ పనిచేసుకుంటామంటూ అర్జీలు పెట్టుకుంటున్నారు పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అప్పటిలోగా రాజకీయంగా అడుగు తీసి అడుగు వేయాలంటే ఆలోచించే పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట. తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందన్న భావనలో ఉన్నారటవిజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ యువ నాయకుడిగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ..బలమైన కౌంటర్ ఇస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. పైగా కమ్మ సామాజికవర్గంలో అంతో ఇంతో మద్దతున్న నేత. కానీ వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడి నుంచే పోటీ చేస్తారు? అంటే..ఇప్పటికైతే నో క్లారిటీ. దీంతో ఆయన ఎటువైపు అడుగు వేయాలన్నది తేల్చుకోలేకపోతున్నారట. విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని కొంతసేపు..కాదు పెనమలూరు నియోజకవర్గం ఇస్తామని మరోసారి..మచిలీపట్నం నుంచి పోటీ చేయించే యోచన అంటూ ఇంకోసారి లీకులు ఇస్తుండటంతో దేవినేని అవినాష్ సందిగ్ధంలో పడ్డారట.ఇక విజయవాడ పశ్చిమలో పోతిన వెంకట మహేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. అటు నెల్లూరు సిటీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించారు. కానీ ఆయన అక్కడ ఓడిపోయారు. దీంతో మళ్లీ తిరిగి తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలనుకుంటున్నారు. కానీ అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అడాల ప్రభాకర్‌రెడ్డి మళ్లీ టికెట్ ఆశించే అవకాశం ఉందంటున్నారు. దీంతో తిరిగి సొంత సెగ్మెంట్ నుంచి పోటీ చేయడంపై అనిల్‌కుమార్ యాదవ్‌కు అధిష్టానం నుంచి అభయం దక్కలేదంటున్నారు. అటు గుడివాడ అమర్‌నాథ్ తనను గాజువాక ఇంచార్జ్‌గా నియమించడంపై అసంతృప్తిగా ఉన్నారట.ఇలా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్చి అధిష్టానం మరో చోటు నుంచి పోటీ చేయించిన నేతలంతా పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే దానిపై క్లారిటీ లేకపోవడంతో లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇష్టపడట్లేదట. ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఇప్పటినుంచే పని చేసుకుంటూపోతేనే పట్టు సాధించే అవకాశం ఉంటుందని..లేకపోతే గత ఎన్నికల లాగా లాస్ట్ మూమెంట్‌లో నియోజకవర్గాలు మారిస్తే కష్టమే అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నేతలు జగన్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారట. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కీలక నేతలు పోటీ చేసే స్థానాలపై వైసీపీ అధినేత ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనన్నది సస్పెన్స్‌గా మారింది

# రికార్డుల ర్యాపిడో... రోజుకు 10 లక్షల రైడ్లు

**హైదరాబాద్, మార్చి 12, లక్ష్యం న్యూస్**

భారతదేశంలో అతిపెద్ద, అందుబాటు ధరల మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌గా ఎదిగిన ర్యాపిడో ఇప్పుడు హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణాలకు కీలక భాగస్వామిగా మారుతోంది. నగరంలో ప్రయాణించే ప్రజలు తమ రోజువారీ ప్రయాణాలను సులభంగా పూర్తి చేసుకునేందుకు రాపిడో మొదటి మైలు, చివరి మైలు ప్రయాణాలను కలిపే ముఖ్యమైన సేవగా నిలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో రోజుకు సుమారు 1.5 లక్షలకుపైగా రాపిడో రైడ్లు మెట్రో స్టేషన్లతో అనుసంధానమై జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రయాణికులు తమ ఇంటి నుండి మెట్రో స్టేషన్‌కు చేరుకోవడానికి లేదా మెట్రో స్టేషన్ నుంచి తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి రాపిడో బైక్‌లు, ఆటోలను విస్తృతంగా వినియోగిస్తున్నారని తేలింది. అంతేకాకుండా, రాపిడో యాప్ ద్వారా రోజుకు దాదాపు 30,000 మెట్రో టికెట్లు బుక్ అవుతున్నాయి. ఇది నగరంలో సమగ్ర పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తిని చూపిస్తోంది. రాపిడో కేవలం ఒక యాప్ మాత్రమే కాదు, హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థలో ఒక కీలక భాగమైపోయింది.రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ, నగర రవాణా వ్యవస్థ సజావుగా పనిచేయాలంటే ప్రయాణం సులభంగా, నిరంతరంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో ప్రయాణికులు మెట్రో ప్రయాణాన్ని రాపిడో బైక్‌లు, ఆటోలతో కలిపి వేగంగా, సమయపాలనతో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా బహుళ రవాణా విధానాలను సులభంగా వినియోగించుకునేలా చేయడం తమ ప్రధాన లక్ష్యం.

# ఈ సారి వారసులకు షాక్ తప్పదా

తిరుపతి, మార్చి 12, లక్ష్యం న్యూస్

2024లో ఘోర పరాజయం. ఆల్‌మోస్ట్ వైసీపీ శూన్యం నుంచి తిరిగి బౌన్స్ బ్యాక్ కావాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయోగాలు చేసే పరిస్థితి లేదంటున్నారట వైసీపీ అధినేత జగన్. నియోజకవర్గాలపై పట్టున్న నేతలు..రాజకీయంగా అనుభవం ఉన్న లీడర్లు, కుల బలం ఉన్న నేతలకే మళ్లీ టికెట్ ఇచ్చే యోచనలో ఉన్నారట. కానీ చాలామంది నేతలు..వయోభారమనో..తాము యాక్టీవ్‌గా ఉన్నప్పుడే వారసులను రాజకీయాల్లోకి తేవాలని ఆశపడుతున్నారట. అందుకే తమ కొడుకు, కూతురుకు టికెట్ కావాలని ఇప్పటినుంచే అర్జీలు పెట్టుకున్నారట. ఇలా వైసీపీలో చాలామంది లీడర్ల వారసులు రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారట.2024లోనే టికెట్ ఆశించిగా కొందరికి తప్ప..మిగతా చోట్ల తండ్రులనే రంగంలోకి దించారు. కొన్ని చోట్ల అధినాయకత్వాన్ని మెప్పించి ఒప్పించి కొందరు లీడర్లు తమ వారసులకు టికెట్లు ఇప్పించుకున్నా పరాభావం తప్పలేదు. దాంతో వైసీపీ హైకమాండ్ ఆలోచనలు మారాయని అంటున్నారు. ఈసారి ఎన్నికలు 2024 కంటే ఎంతో ప్రతిష్టాత్మకమైనవి అని వైసీపీ పెద్దలు భావిస్తున్నారట. దాంతో వారసులకు నో చాన్స్ అన్న చర్చ అయితే ఫ్యాన్ పార్టీలో జోరుగా సాగుతోందని చెబుతున్నారు.గత ఎన్నికల్లో తిరుపతి నుంచి భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. అలాగే చంద్రగిరి నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మచిలీపట్నం నుంచి పేర్ని కిట్టూ పోటీ చేసినా గెలవలేకపోయారు. దాంతో ఈసారి వీరి ప్లేస్ లో తండ్రులనే పోటీకి రెడీ కావాలని వైసీపీ హైకమాండ్ సూచించిందని అంటున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తిరిగి యాక్టివ్ అయ్యారని చర్చించుకుంటున్నారు. భూమన పార్టీ నేతలతో కూడా ఎక్కువగా సమావేశాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని కూడా సంకేతాలు ఇస్తున్నారట.తన కుమారుడికి రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉందని వైసీపీకి రాబోయే ఎన్నికలు కీలకం కావడంతో తానే పోటీకి సిద్ధమవుతున్నానని చెబుతున్నారట. ఇక మాజీ మంత్రి పేర్ని నాని అయితే మచిలీపట్నంలో తన కుమారుడినే పోటీకి పెట్టాలని చూస్తున్నారట. చెవిరెడ్డి భాస్కరరెడ్డి అదే ఆలోచనలో ఉన్నారని..మరోసారి మోహిత్‌రెడ్డినే బరిలోకి దించబోతున్నారట.వీళ్లు ఆల్రెడీ పోటీ చేసి ఓడిన నేతలు. వాళ్లకు టికెట్ ఇచ్చేందుకు వైసీపీ అధిష్టానం సుముఖంగా లేదంటున్నారు. అలాంటిది మరికొందరు నేతలు రాబోయే ఎన్నికల్లో తమ కూతురు, లేదా కొడుకును బరిలోకి దింపాలనుకుంటున్నారు. అయితే కీలక స్థానాలలో తండ్రులే పోటీ పడితే మంచి రిజల్ట్స్ వస్తాయన్నది వైసీపీ హైకమాండ్ ఆలోచనగా చెబుతున్నారు. ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ తన కుమారుడు బొత్స సందీప్‌ను చీపురుపల్లి నుంచి దించాలని అనుకుంటున్నారట. అలాగే మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తన కుమార్తెకి టికెట్ కోరబోతున్నారట. శ్రీకాకుళంలో ధర్మాన సోదరులు తమ కుమారులనే పోటీకి దించే యోచనలో ఉన్నారని తెలుస్తోంది.అయితే జగన్ వీరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది. వారసులకు టికెట్ ఇవ్వడం పక్కన పెట్టి..సీనియర్ లీడర్లను ఎంపీలుగా బరిలోకి దించాలనేది జగన్ ఆలోచనగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పోటీ చేసి ఓడిన వారసులకు మళ్లీ టికెట్ దక్కేనా? కొత్తగా వారసులకు సీటు ఇచ్చేందుకు జగన్ ఓకే చెప్తారా? అనేది ఇప్పటికైతే తేలని అంశంగా ఉంది. అయితే అధికారంలో ఉన్న టీడీపీ నెమ్మదిగా సీనియర్లను సైడ్ చేస్తూ యంగ్ లీడర్లకు అవకాశాలు ఇస్తుంటే.. వైసీపీ మాత్రం సీనియర్లను వదలకూడదని పట్టుదలగా ఉండటం ఆసక్తికరంగా మారింది.

# ఆస్పత్రులలో ఏఐ సాయంతో వైద్య సేవలు

**గుంటూరు మార్చి 12, లక్ష్యం న్యూస్**

ఏపీ ప్రభుత్వం ఏఐ సాయంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. 18 ప్రభుత్వాసుపత్రుల్లో సుమారు 40 పరికరాల ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద సరికొత్త ఆవిష్కరణల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు తక్కువ సమయంలో వ్యాధులు ఖరారు చేయడం, అత్యుత్తమ వైద్యం అందిచొచ్చని చెబుతున్నారు అధికారులు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ సేవల్ని అందుబాటులోకి తీసుకురావాని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 18 స్టార్టప్ సంస్థలతో కలిసి వైద్య పరీక్షలు, ఇతర సేవల్ని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏఐ సేవలతో అతి తక్కువ సమయంలో వ్యాధి నిర్ధారణ, రోగులకు చికిత్స అందించే సమయం కూడా ఆదా అవుతుందంటున్నారు. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రులు.. పార్వతీపురం, రాజానగరం, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, సత్తెనపల్లి ప్రాంతీయ ఆసుపత్రి, తెనాలిలోని జిల్లా ఆస్పత్రి, ఇతర చోట్ల పైలట్ ప్రాజెక్టు విధానంలో ఈ సేవల్ని ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా వీటి ఫలితాలను విశ్లేషించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదక ఇస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు.వ్యాధుల్ని ప్రాథమిక పరీక్షలతో గుర్తించి.. తక్కువ సమయంలో మెరుగైన వైద్యసేవలు అందించొచ్చు. డాక్టర్లు, పేషెంట్ల మధ్య సంభాషణ రికార్డు చేస్తారు ఏఐ అప్లికేషన్ల సాయంతో పరీక్షలు చేసి ప్రాథమిక దశలోనే సమస్యల్ని గుర్తిస్తున్నారు. ఆయా ఆస్పత్రుల్లో క్యాన్సర్ గుర్తింపు, క్షయను గుర్తించడానికి, షుగర్, కిడ్నీ, థైరాయిడ్, రక్తపరీక్షలు కూడా ఏఐ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. గుండె సమస్యలు, ఐసీయూలో ఉన్నవారికి బీపీ, పల్స్, టెంపరేచర్, ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షణ లాంటి మరికొన్ని చోట్లో అందుబాటులో ఉన్నాయి. ఏఐ సాయంతో ఏపీ ప్రభుత్వం వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు మంత్రి సత్యకుమార్. రాష్ట్రంలో ఎంపి క చేసిన 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒకేసారి 40 పరికరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు.

విశాఖపట్నంలో 'పింక్ సఖి శారీ వాక్' నిర్వహించారు.. క్యాన్సర్‌పై అవగాహన కలిగించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ వాక్‌ను రాహుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు బీచ్ రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వాక్‌కు సినీ నటి, లైఫ్ ఎగైన్ సంస్థ వ్యవస్థాపకురాలు గౌతమి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఈ అవగాహన ర్యాలీలో నగరానికి చెందిన మహిళలు భారీగా పాల్గొన్నారు.

# ఏపీలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

**నెల్లూరురు మార్చి 12, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే రోజుల్లో పౌర సేవల్ని త్వరగా అందించేందుకు, సంక్షేమ పథకాల అమలుకు ఫ్యామిలీ కార్డు (ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) విధానం అమలు చేయనున్నారు. అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో త్వరలోనే ఫ్యామిలీ కార్డు (స్మార్ట్ కార్డ్) విధానం తీసుకొస్తున్నామన్నారు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్. ఈ కార్డుతో సంక్షేమ పథకాలను అనుసంధానం చేస్తారని.. ఈ మేరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్డుతో సూపర్ సిక్స్ పథకాలను కనెక్ట్ చేస్తామంటున్నారు. అలాగే రాష్ట్రంలో 20 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అనుసంధానం చేశామన్నారు పీయూష్ కుమార్.ఏపీ ప్రభుత్వం ప్రతి కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొస్తోంది.. ఫ్యామిలీ స్మార్ట్ కార్డును జారీ చేయాలని నిర్ణయించింది. ఈ కార్డులో 26 అంశాలతో (ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్-రూరల్ ప్రాపర్టీ వంటి వివరాలు) డేటాబేస్ రూపొందించనున్నారు. ఇప్పటికే 82 శాతం సమాచారం ఉండగా.. ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటా బేస్ సిద్ధం చేస్తామంటున్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందించేలా ప్లాన్ చేశారు అధికారులు. ఈ ఫ్యామిలీ కార్డును క్యూఆర్ కోడ్‌తో రూపొందించనున్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన ఆ కుటుంబానికి సంబంధించిన సమాచారం తెలుస్తుంది.. కుటుంబానికి సంబంధించిన పత్రాలను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు అంటున్నారు.ఏపీ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలనలో భాగంగా ఈ ఫ్యామిలీ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించేందుకు, పౌర సేవలు కూడా సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న ఇబ్బందులు కూడా ఈ విధానం ద్వారా పరిష్కారం అవుతాయి అంటున్నారు. అంతేకాదు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా ప్లాన్ చేస్తారు. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా ప్రభుత్వం రూపొందించింది.

# అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో భారీ అవినీతి 15 మంది సిబ్బంది సస్పెన్షన్

క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో ఒక అవినీతి తిమింగలం చేసిన పని జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అన్నమయ్య జిల్లా కేంద్ర పోలీస్ కార్యాలయం లో జరిగిన భారీ ఆర్థిక అవకతవకలపై విచారణ పూర్తి చేసిన ఎస్పీ ధీరజ్ ప్రధాన నిందితుడితో సహా మొత్తం 16 మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ బుధవారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు.రూ. 37 లక్షల నిధుల మళ్లింపుఅన్నమయ్య జిల్లా ఏర్పడిన 2022 సంవత్సరం నుంచి రాయచోటి లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయ కుమార్ రెడ్డి ఈ అక్రమాలకు ప్రధాన సూత్రధారి. సాటి సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన అతను, వారి జీతాల పైనే కన్నేశాడు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను ఆసరాగా చేసుకుని, ఏకంగా రూ. 37 లక్షల ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించాడు.అవినీతి గుట్టు విప్పిన 'హోంగార్డు' జీతంతనకు అనుకూలంగా ఉండే కొంతమంది సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్న జయ కుమార్ రెడ్డి, కమిషన్ల కోసం ఇతరుల జీతాలను వీరికి మళ్లించేవాడు. అయితే, ఈ పాపం పండే రోజు రానే వచ్చింది. గతంలో మృతి చెందిన ఓ హోంగార్డు పేరుతో నిరంతరాయంగా జీతం జమ చేస్తూ వస్తుండటంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. అంతర్గత తనిఖీల్లో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ సీరియస్ అయ్యారు. అదనపు ఎస్పీ వెంకటాద్రిని విచారణాధికారిగా నియమించి పూర్తి స్థాయి విచారణ జరిపించారు. ఆధారాలు దొరకడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ (ఈఎఫ్ఐ) నమోదు చేసి, కింది వారిని సస్పెండ్ చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఎస్పీ ఈ చర్యల ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసు నమోదైంది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO